సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 25 నవంబరు 2022 శుక్రవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 273






4

## జే గ్యాంగ్ ధన దాహం వల్లే..

# ఆక్వాలో సంక్షోభం

### రూ.700 కోట్ల జె-ట్యాక్స్ కోసమే చట్టాల మార్పు

### ఇదేం ఖర్మ ఆక్వా రైతాంగానికి: చంద్రబాబునాయుడు



6

# ఏ-2ని బొక్కలో తోసి స్పెషల్ కోటింగ్ ఇస్తే.. గంటలో ఫోన్ వచ్చేస్తుంది!



- టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు - 8

## సైకో పోయి... సైకిల్ వస్తేనే బాదుడు నుంచి విముక్తి

# మహాపురుషుడి మైలురాళ్లు




## పాన్ ఇండియా హీరో

1953లో ఎన్.టి.ఆర్ నటించిన చండీరాణి సినిమా తెలుగు, తమిళ మరియు హిందీ భాషలలో విడుదల అవ్వడం ద్వారా తొలి తెలుగు పాన్ ఇండియా హీరోగా ఎన్.టి.ఆర్ చరిత్ర సృష్టించారు.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ




## వ్యాక్సిన్ ప్రోగ్రాం

దేశంలో తొలిసారి ఆరు ప్రాణాంతక వ్యాధులకు, హెపటైటిస్-బి కి వ్యాక్సిన్లు బిల్ మెలిండా ఫౌండేషన్ సౌజన్యంతో 13 జిల్లాల్లో అమలు చేశారు

మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


సమాజమన్నది
ఒక దేవాలయం కావాలి...
ఆ దేవాలయంలో
మానవుడే దేవుడు కావాలి
#100YearsOfNTR #NTRLivesOn


ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు
ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?
137
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
FAIL
సుపరిపాలన
కుల, వర్గ, మతతత్వాలు లేని సమ సమాజ నిర్మాణానికి కావలసిన సుపరిపాలన అందిస్తాం.
నేడు
కుల, మత, ప్రాంతీయ
చిచ్చులు పెడుతూ
ప్రశాంతమైన వాతావరణాన్ని
జగన్‌రెడ్డి చెడగొడుతున్నారు.
పరిపాలన గాలికి - జగన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌కి

# జె-గ్యాంగ్ ధనదాహం వల్లే ఆక్వారంగంలో సంక్షోభం

- రూ.700 కోట్ల జె-ట్యాక్స్ కోసమే కొత్త సీడ్, ఫీడ్ చట్టాలు
- జె-ట్యాక్స్ కోసం సినిమా హీరోలనే బెదిరించిన జగన్ రెడ్డి
- సమస్యల పరిష్కరించడం చేతగాక పోతే రాజీనామా చేసి వెళ్లిపోండి
- వైసిపి పాలనలో ఎకరానికి రూ.1.80 లక్షల అదనపు భారం
- ఇదేం ఖర్మ ఆక్వారైతాంగానికి సదస్సులో చంద్రబాబునాయుడు

అమరావతి (చైతన్యరథం), నవంబర్ 24: టిడిపి ప్రభుత్వ హయాంలో ఆక్వారంగాన్ని దేశంలో నెంబర్ 1 స్థానానికి తీసువెళ్లాం. రాష్ట్రంలో మేం చేపట్టిన చర్యల కారణంగా నాడు దేశంలో 65 శాతం రొయ్యలు, 22శాతం చేపలు ఉత్పత్తి ఇక్కడ జరిగేది. ఇప్పుడు ఈ ప్రభుత్వం జె ట్యాక్స్ కోసం మొత్తం ఆక్వారంగాన్నే నాశనం చేసిందని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు దుయ్యబట్టారు. మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఇదేం ఖర్మ ఆక్వా రైతాంగానికి పేరుతో నిర్వహించిన సదస్సుకు రాష్ట్రం నలుమూలల నుంచి పెద్దఎత్తున ఆక్వా రైతులు తరలివచ్చారు. సదస్సుకు ముఖ్యఅతిధిగా హాజరైన చంద్రబాబునాయుడు మాట్లాడుతూ... సీడ్, ఫీడ్ పరిశ్రమలను జె ట్యాక్స్ కోసం నాశనం చేశారు. ఈ దరిద్రం ఇలాగే ఉంటే ఆక్వా సాగులో ఎకరాకు లక్ష వసూలు చేస్తారు.

ఎమ్మెల్యే నుంచి సిఎం వరకు అందరూ వాటాలు అడుగుతారని అన్నారు. ముఖ్య మంత్రి జగన్‌రెడ్డి అండ్ కో ధనదాహం, అసమర్థత వల్లే రాష్ట్రంలో ఆక్వారంగం సంక్షోభంలో కూరుకు పోయిందని చంద్రబాబు దుయ్యబట్టారు. రాష్ట్రంలో దుర్మార్గమైన ముఖ్యమంత్రి కారణంగా ఆక్వారైతులు ఇదివరకెన్నడూ లేనివిధంగా అవస్థలు పడుతున్నారు, చేసే ప్రతి పనిలో నాకేమొస్తుందని జె-గ్యాంగ్ ఆలోచి స్తోంది. రాష్ట్రాభివృద్ధిని పక్కనబెట్టి డబ్బు, లాభం చూసుకుంటూ తన గల్లా పెట్టె కోసమే జగన్ పనిచేస్తున్నారు. ఆయన నిర్వాకం వల్లే రాష్ట్రంలో ఆక్వా రంగం నేడుసంక్షోభంలో కూరుకుపోయిందని దుయ్యబట్టారు. సదస్సులో చంద్రబాబు నాయుడు ఏమన్నారో ఆయన మాటల్లోనే..!

## రూ.700 కోట్ల జె-ట్యాక్స్ కోసం స్కెచ్

ఆక్వాలో కీలకమైన అన్ని వ్యవస్థలను నియంత్రించేందుకు సీడ్‌యాక్ట్, ఫీడ్ యాక్ట్ తీసుకువచ్చారు. జె-ట్యాక్స్ వసూళ్లకోసమే కొత్తచట్టాలు తెచ్చారు.ఒక్క ఫీడ్ ద్వారానే ఏడాదికి రూ.700కోట్లు అక్రమ సంపాదనకు స్కెచ్ వేశారు. ఈ అక్రమ సంపాదనతో మళ్లీ ఎన్నికల్లో ఓట్లు కొనేందుకు జగన్ సిద్ధం అవుతున్నాడు. నాడు నీటి పన్ను 1000 లీటర్లకు రూ.12 ఉండగా... నేడు రూ.120 చేశాడు. 12 రూపాయలు ఎక్కడ.. 120రూపాయలు ఎక్కడ. తిక్కసిఎం అనాలా.. సైకో సిఎం అనాలా?ఆక్వా రైతులు బాధలు పడుతు ంటే సిఎం భలేకొట్టాను ఆక్వారైతులను అని చూసి ఆనందిస్తున్నాడు. మంత్రులు ఉప సంఘం కూర్చుని ఆక్వా రైతులను ఎలాకంట్రోల్ చెయ్యాలా అని చూశారు.

## ధరల పెంపుతో మోయలేని భారం

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆక్వా సంబంధిత ముడిసరుకుల ధరలన్నీ పెంచేశారు. 2019లో టన్ను మేత రూ.72,000 ఉండగా, నేడు రూ.91,550కి పెంచారు. ఎకరా పంటకు మేతపై అధనపు ఖర్చుదాదాపు రూ.76,245 అదనపు భారం పడింది. ఆక్వాలో జోన్ విధానం తీసుకువచ్చి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. చెరువులకు అనుమతులు లేవని, 10ఎకరాలు కంటే ఎక్కువ ఉందని ఇవ్వొచ్చు. టాస్క్ ఫోర్స్, విజి లెన్స్ పేరుతో ఆక్వా రైతులను బెదిరిస్తున్నారు.

ఆక్వా రైతులు ధైర్యంగా పోరాడాలి. మా అచ్చెన్నాయుడుని కూడా జైల్లో పెట్టారు. కానీ మేం భయపడ్డామా? అధి కారంలోకి రాగానే నీటిపన్ను, ఎఎంసి సెస్, ట్రాన్స్ ఫార్మర్ల ధరను పాతరేట్లకే అందేలాచేస్తాం. మీరు సంపద సృష్టించేందుకు సహకరిస్తాం. 24గంటల పాటూ కరెంట్‌ఇస్తాం. డీజిల్ వాడకంతో ఆక్వా రైతులపై అద నపు భారం పడకుండా చూస్తాం. జనరేటర్లు, డీజిల్ అవసరం లేని విధంగా 24గంటలు విద్యుత్ సరఫరా చేస్తాం. ఏరియేటర్లు, బోర్లు, మోటార్లు 50శాతం సబ్సి డీపై ఇస్తాం. ఆక్వా రైతులకు ఇదేనా మ్యానిఫెస్టో. జగన్ నీకుధైర్యం ఉంటే రైతాంగాన్ని ఆదుకో. ఇవన్నీ అమలు చెయ్యగలవా?

## టిడిపి వచ్చాక 1.50కే యూనిట్ విద్యుత్

టిడిపి అధికారంలోకి వచ్చాక ఆక్వాజోన్, నాన్ ఆక్వాజోన్ అనే తేడా లేకుండా యూనిట్ విద్యుత్ రూ.1.50 ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటా. గత టిడిపి ప్రభుత్వ హయాంలో 1.40 లక్షల హెక్టార్ల నుంచి 2 లక్షల హెక్టార్లకు ఆక్వాసాగును తీసుకువెళ్లాం. రాష్ట్ర జివిఎస్ డిపిలో ఆక్వా రంగ వాటా 4.3శాతం ఆదాయం ఉంటే 7.4శాతానికి తీసుకు వెళ్లాం. సోలార్ విండ్ తెచ్చి ఆక్వా రైతులకు సబ్సిడీ ఇస్తాం. నాణ్యమైన సీడ్, ఫీడ్ ఇచ్చే ఏర్పాటు చేస్తాం. జగన్‌రెడ్డి తన కమిషన్ వదులుకుంటే అవన్నీ



## ఆక్వాపై విద్యుత్ శాఖ పిడుగు

ఆక్వాకల్చర్‌కు సరఫరాచేసే విద్యుత్‌కు సంబంధించి వివిధ మౌలిక సదుపాయాలకోసం భారీ ఎత్తున భారం మోపారు. 25కెవి ట్రాన్స్ ఫార్మర్ నాడు రూ.64,000 ఉండగా, నేడు రూ.3.24 లక్షలకు పెంచేశారు. 40కెవి ట్రాన్స్ ఫార్మర్ రూ.1.14 లక్షలు ఉండగా, నేడు రూ.4.96 లక్షలకు పెంచారు. 63 కెవి ట్రాన్స్ ఫార్మర్ నాడు రూ.2.20 లక్షలు ఉంటే నేడు రూ.5.25 లక్షలు చేశారు. నాడు 100కెవి ట్రాన్స్‌ఫార్మర్ రూ.3.56 లక్షలు ఉండగా, నేడు రూ.8.30లక్షలకు పెంచారు. వైసిపి పాలనలో ఎక రానికి రూ.1.50 లక్షల నుంచి రూ.1.80 లక్షల అదనపు భారంపడింది. ఎక్కడైనా మంత్రుల ఉపసంఘం వల్ల మద్దతు ధర వచ్చిందా?దీనికి మంత్రులు సమాధానం చెప్పాలి.

సబ్సిడీ ఎత్తివేసి కరెంట్ బిల్లు యూనిట్ రూ.3.85 చేశాడు. ఒకపంట కాలానికి కరెంట్ బిల్లుల రూపంలో అదనపు భారం సుమారు రూ.26,862 పడుతోంది. నాడు ఒక్క నిముషం విరామం లేకుండా కరెంట్ ఇచ్చాం. కానీ ఇప్పుడు నిరంతరాయ సరఫరా కూడా ఇవ్వడం లేదు. ప్రభుత్వం కరెంట్ నిరంతరాయంగా ఇవ్వకపోవడంవల్ల ఎకరానికి డీజిల్ ఖర్చు రూ.70,000 అదనపు భారంగా మారింది. వ్యవసాయ మార్కెట్ కమిటీల ఆదాయం కోసం అంటూ 0.25% ఉండే సెస్సును అక్వాపై 1శాతం చేసి నాలుగు రెట్లు పెంచారు. దీనివల్ల ఎకరానికి రూ.13,500ల అదనపు భారం పడింది.

## ఆక్వాతోపాటు హార్టికల్చర్‌కు కూడా దెబ్బ!

ప్రభుత్వ అనాలోచిత విధానాల కారణంగా ఇప్పుడు హార్టి కల్చర్,ఆక్వా కల్చర్...రెండూ దెబ్బతిన్నాయి. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి...వ్యవస్థల నాశనమే ఈ రోజు సంక్షోభాలకు కారణం. ఆక్వా రంగంలో నేడు నెలకొన్న సంక్షోభం ప్రభుత్వ ధనదాహానికి, అసమర్థతకు ప్రతిరూపంగా నిలుస్తోంది. అవినీతి ప్రభుత్వ అనాలోచిత చర్యల కారణంగా ఆక్వా రైతులు ఆత్మ హత్యలు చేసుకునే పరిస్థితికి తీసుకొచ్చారు.ఆక్వావిషయంలో ఈ ప్రభుత్వానివన్నీ తప్పుడు విధానాలు, తప్పుడు ఆలోచనలే. నేను ఏం చేసినా శాసనం అన్నట్లుగా రైతులకు ఈ జగన్‌రెడ్డి మరణశాసనం రాశారు.

(మిగతా వివరాలు 5వ పేజీలో)

# జె-గ్యాంగ్ ధనదాహం వల్లే ఆక్వారంగంలో సంక్షోభం



## టిడిపి హయాంలో ఆక్వాపురోగతి!

2014లో తాను ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రతిఏడాది ఆక్వారంగంలో 30శాతంపురోగతి సాధించాం. దేశంలో 60నుంచి 70శాతం వాటా మన రాష్ట్ర ఆక్వా సాధించింది. ఈ రోజు ప్రభుత్వం నిర్ణయాల కారణంగా ఆక్వా ఖర్చులు రెండు రెట్లు పెరిగాయి. ఫీడ్, మందులు, కరెంట్ బిల్లులు సహా అన్నీ పెరిగిపోయాయి. మేం ఆనాడు ఆక్వారంగానికి విద్యుత్ యూనిట్ రూ.2ఇస్తే..ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రూపాయిన్నరకే ఇస్తానని జగన్ అన్నాడు.

అధికారంలోకి వచ్చాక యూనిట్ రూ.3.85కు పెంచారు. ప్రభుత్వం ఇస్తున్న యూనిట్ విద్యుత్ రూ.1.50 ధర 20 శాతం మంది రైతులకు మాత్రమే వర్తిస్తోంది. స్వార్థం, స్వ లాభం లేకుండా ఈ సిఎం ఒక్క పని కూడా చెయ్యడం లేదు. మంత్రులు ఆక్వాపై మీటింగ్ పెట్టుకున్న సమ యంలో రైతులతో ఎందుకు మాట్లాడలేదు? ఆక్వారంగం సంక్షోభంలో ఉంటే మాకు ఇబ్బందులు లేవని కత్తి మెడపై పెట్టి ఆక్వా రైతులతో స్టేట్మెంట్ ఇప్పించారు. రైతులపై ఎదురు దాడి చేస్తే సమస్య పరిష్కారం కాదు. సమస్యలను పరిష్కరించడం చేతకాకపోతే ముఖ్యమంత్రి రాజీనామా చేసి ఇంటికి వెళ్లిపోవాలి. సమస్యలు ఎలా పరిష్కరించాలో చేసి చూపిస్తాం.

## ఆక్వా రైతులకోసం కోల్డ్ స్టోరేజిలు తెస్తాం!

అవసరాన్ని బట్టి ఆక్వారైతులకోసం కోల్డ్ స్టోరేజ్లు తీసుకువస్తాం. విజిలెన్స్, స్టేట్ జిఎస్టి, టాస్క్ ఫోర్స్, పొల్యూషన్ తనిఖీలు వంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం కష్టాలు వచ్చిన సమయంలో మనం నిలదొక్కుకోవాల్సి ఉంది.మద్దతు ధర ఇచ్చి ఆక్వా రైతాంగాన్ని ఆదుకుంటాం.

జె-ట్యాక్స్ కోసం సినిమా రంగాన్ని బెదిరించడంతో రాష్ట్రంలో థియేటర్లు అన్నీ మూసివేశారు. సినిమా హీరోలను కూడా బెదిరించిన వ్యక్తి జగన్ రెడ్డి. రెండు రూపాయలకు యూనిట్ విద్యుత్ ఇచ్చిన నన్ను కాదని జగన్ ను నమ్మారు. కానీ ఇప్పుడు అందరికీ జగన్ పాలనపై స్పష్టత వచ్చింది. ఆక్వా రైతుల సమస్యలపై రైతులు పోరాడాలి..నేను మీతో కలిసివస్తాను. అండగా ఉంటాను. మళ్లీ ఆక్వా రంగాన్ని పూర్వ వైభవం తెచ్చే బాధ్యత మేం తీసుకుంటాం.

## ప్రభుత్వ చర్యలు న్యాయంచేసేలా ఉండాలి!

ప్రభుత్వ చర్యలు రైతులకు న్యాయం చేసే విధంగా ఉండాలి. కానీ జగన్ ప్రభుత్వం మాత్రం ధనదాహంతో స్వలాభం కోసం, ఆయా వర్గాలపై పెత్తనం కోసం ప్రయత్నిస్తోంది. మూడున్నరేళ్లలో అన్ని ధరలు పెరిగిపోయాయి. దేశంలో ఎక్కడా లేని పెట్రోల్, డీజిల్ ధరలు మన రాష్ట్రంలో ఉన్నాయి. వంట గ్యాస్, నిత్యావసరాలు, కరెంట్ చార్జీలు కూడా దేశంలో ఎక్కడా లేనంతగా మన రాష్ట్రంలో ఉన్నాయి. ఇంటిపన్ను, మరుగుదొడ్డిపన్ను అంటూ రకరకాల పన్నులతో బాధేస్తున్నారు. దీనిపై ప్రజలను చైతన్య పరచడానికి బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించాం. జగన్ బటన్ నొక్కుడు పేరుతో తనకు ఆదాయం వచ్చే బటన్ నే ఎక్కువ నొక్కుతున్నాడు.

## సమస్యల సుడిగుండంలో అన్నదాతలు

గత మూడున్నరేళ్లుగా రాష్ట్రంలో రైతాంగం అనేక సమస్యల్లో కూరుకుపోయింది. అకాల వర్షాలు, తెగుళ్లు, గిట్టుబాటు ధర లభించకపోవడం వంటి సమస్యలతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం చెబుతున్న గిట్టుబాటు ధర వాస్తవంలో ఎక్కడా రైతులకు అందడం లేదు. టీడీపీ హయాంలో వ్యవసాయంతో పాటు కోస్టల్ ఆంధ్రాలో ఆక్వాను ప్రోత్సహించాం. సముద్ర తీరం, నదులు ఉన్న కారణంగా ఆక్వాను ప్రోత్సహించాను. ప్రతి సంవత్సరం 30 శాతం చొప్పున ఆక్వా పెంచాం. రాయలసీమలో నీళ్లు ఇచ్చి రతనాల సీమగా మార్చేందుకు ప్రయత్నం చేశాం. పట్టిసీమ కట్టడం వెనక రాయలసీమ ప్రయోజనాలు ఉన్నాయి. పట్టిసీమ వల్ల ముందుగానే పంటలు వేసుకుని తుఫాన్ల బెడద నుంచి రైతులు బయటపడ్డారు. రాయలసీమలో ఇరిగేషన్ ప్రాజెక్టులు తెచ్చి హార్టీ కల్చర్ సాగును పెంచాం.

## ఆక్వాపై విద్యుత్ శాఖ పిడుగు

ఆక్వాకల్చర్కు సరఫరాచేసే విద్యుత్కు సంబంధించి వివిధ మౌలిక సదుపాయాలకోసం భారీఎత్తున భారంమోపారు. 25కెవి ట్రాన్స్ఫార్మర్ నాడు రూ.64,000 ఉండగా, నేడు రూ.3.24 లక్షలకు పెంచేశారు. 40కెవి ట్రాన్స్ ఫార్మర్ రూ.1.14 లక్షలు ఉండగా, నేడు రూ.4.96 లక్షలకు పెంచారు. 63 కెవి ట్రాన్స్ ఫార్మర్నాడు రూ.2.20లక్షలు ఉంటే నేడు రూ.5.25 లక్షలు చేశారు. నాడు 100కెవి ట్రాన్స్ ఫార్మర్ రూ.3.56 లక్షలు ఉండగా, నేడు రూ.8.30లక్షలకు పెంచారు. వైసిపి పాలనలో ఎకరానికి రూ.1.50 లక్షల నుంచి రూ.1.80లక్షల అదనపు భారంపడింది. ఎక్కడైనా మంత్రుల ఉపసంఘం వల్ల మద్దతు ధర వచ్చిందా? దీనికి మంత్రులు సమాధానం చెప్పాలి.

## ఆక్వాతోపాటు హార్టికల్చర్ కు కూడా దెబ్బ!

ప్రభుత్వ అనాలోచిత విధానాల కారణంగా ఇప్పుడు హార్టీ కల్చర్,ఆక్వా కల్చర్...రెండూ దెబ్బతిన్నాయి. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి...వ్యవస్థల నాశనమే ఈ రోజు సంక్షోభాలకు కారణం. ఆక్వా రంగంలో నేడు నెలకొన్న సంక్షోభం ప్రభుత్వ ధనదాహానికి, అసమర్థతకు ప్రతిరూపంగా నిలుస్తోంది. అవినీతి ప్రభుత్వ అనాలోచిత చర్యల కారణంగా ఆక్వా రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి తీసుకొచ్చారు. ఆక్వా విషయంలో ఈ ప్రభుత్వానివన్నీ తప్పుడు విధానాలు, తప్పుడు ఆలోచనలే. నేను ఏం చేసినా శాసనం అన్నట్లుగా రైతులకు ఈ జగన్ రెడ్డి మరణ శాసనం రాశారు.

## ధాన్యం కొనుగోళ్లలో భారీ కుంభకోణం

రాష్ట్రంలో ఇటీవల ధాన్యం కొనుగోళ్లలో భారీ కుంభకోణం చోటుచేసుకుంటోంది. ఇప్పుడు వాలంటీర్లు, ఆర్బికెలు అంటూ అనేక వ్యవస్థలు తెచ్చారు. నాడు 7రోజుల్లో ధాన్యం డబ్బుచెల్లించాం... ఇప్పుడు ఏడాది అయినా ఇవ్వడం లేదు దేశంలో ఎక్కువ అప్పులు ఉన్న రైతులు మన రాష్ట్ర రైతాంగమే. ఆత్మహత్యలు కూడా మన రాష్ట్రంలోనే ఎక్కువ. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చే 8 స్కీములను జగన్ రద్దు చేశారు. నాడు యాంత్రీకరణ, డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ అందించాం. టమోటా రూపాయికి అమ్ముకునే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడింది. నాడు ఇరిగేషన్ పై రూ.64 వేల కోట్లు ఖర్చు పెట్టాం. ఇప్పుడు ఎంత ఖర్చు చేశారో చెప్పే ధైర్యం ఈ ప్రభుత్వానికి ఉందా? నాడు ప్రతి సోమవారం పోలవరం అని పెట్టి 72 శాతం పనులు పూర్తి చేశాం. ఇప్పుడు జగన్ ఏ చేశాడు. దయాఫ్రం వాల్ కొట్టుకు పోయింది. కాఫర్ డ్యాం మునిగిపోయింది. రాష్ట్రంలో ఈ పాలన వల్ల జరుగుతున్న నష్టాన్ని ప్రతి చోటా చర్చ జరగాలి. రాష్ట్రానికి ఈ ఖర్మకు కారణం అయిన ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేయాలి. ఇప్పటికైనా జగన్రెడ్డి మారకపోతే చరిత్ర హీనుడిగా మిగలిపోతాడు.

## నా రికార్డును ఎవరూ బ్రేక్ చేయలేరు!

సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా నా రికార్డును ఎవరూ బ్రేక్ చేయలేరు. ఎవరేమనుకున్నా హైదరాబాద్ ను అభివృద్ధి చేసిన తృప్తి ఉంది. రాజధాని కోసం భూములు ఇచ్చిన వారిని జగన్ వేధిస్తున్నాడు. కర్నూలు వెళ్లి మూడు రాజధానులు సాధ్యంకాదని అని తేల్చి వచ్చాను. కర్నూలులో చిన్న పిల్లల నుంచి అన్ని వర్గాలు రోడ్డుపైకి వచ్చారు. నా రాజకీయ జీవితంలో చూడని స్పందన కర్నూలులో చూశాను. కర్నూలు టూర్ చూసి వైసిపి జిల్లా అధ్యక్షులను మార్చుకున్నారు. కొందరు తమకు పదవి వద్దని వెళ్లిపోయారని చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.

## సైకోపోయి సైకిల్ వస్తేనే

# రాష్ట్రప్రజలకు బాధలనుంచి విముక్తి!

- ఒక్క ఇల్లూ కట్టని చిన్న సైకో కూల్చడమే పనిగా పెట్టుకున్నాడు
- అభివృద్ధి చేయడం చేతగాక పన్నులతో జనాన్ని బాదేస్తారా?
- బాదుడే బాదుడులో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్




నూతక్కి మంగళగిరి (చైతన్యరథం), నవంబర్ 24: సైకోపోయి సైకిల్ వస్తేనే రాష్ట్రప్రజలకు పన్నుల బాదుడు నుంచి, బాధల నుంచి విముక్తి లభిస్తుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని నూతక్కి గ్రామంలో గురువారం నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్న లోకేష్... గ్రామంలో సమస్యలను పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఏ అవసరం వున్నా తాను ఆదుకుంటానని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. సైకో మాదిరిగా మారిన ముఖ్యమంత్రి పాలనలో పెంచిన ధరలు, చార్జీలు, పన్నులు గురించి ప్రజలకు వివరించారు. గ్రామస్తులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యల పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో పేదలకు ఒక్క ఇల్లూ కట్టలేని చిన్న సైకో మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామక్రిష్ణారెడ్డి... వేలాది పేదల ఇళ్లు కూల్చేసి రాక్షసానందం పొందుతున్నాడని అన్నారు. నియోజకవర్గ ప్రగతి కోసం వేల కోట్లు కేటాయించామంటోన్న ప్రభుత్వం, ఎమ్మెల్యే..అవి ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పనుల కోసం ఒక్క రూపాయి నిధులు సాధించలేని ఎమ్మెల్యే...పన్నుల పేరుతో ప్రజల్ని బాదాలని అధికారులకు టార్గెట్లు విధించడం దారుణమన్నారు. చివరికి ఖాళీ స్థలాలనీ వదలకుండా పన్నులు వసూలు చేయాలని అధికారికంగా ఆదేశించడం ఎమ్మెల్యే శాడిజానికి నిదర్శనమన్నారు. పేదలకు ఒక్క ఇల్లూ కట్టి ఇవ్వలేని చిన్న సైకో నూతక్కి గ్రామంలో ఇళ్లు తొలగించేందుకు ప్రయత్నాలు చెయ్యడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. బాధితులకు తెలుగుదేశం పార్టీ అండగా వుండి పోరాడుతుందని లోకేష్ హామీ ఇచ్చారు.













# ప్రజల్లోనే యువనేత



## ఏ-2ని బొక్కలో తోసి స్పెషల్ కోటింగ్ ఇస్తే

# గంటలో ఫోన్ వచ్చేస్తుంది!

- వీరప్పన్ ఇంట్లో గంధపుచెక్కలు, తాడేపల్లి ప్యాలెస్‌లో ఫోన్ దొంగిలించడం అంతతేలికా?
- లిక్కర్ స్కామ్‌లో తనపాత్ర పడుతుందనే కొత్తనాటకానికి తెరలేపిన ఏ2
- తీహార్ జైలుకు పోవాలన్నభయంతోనే ఈ నక్కజిత్తులు
- టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు



అమరావతి, నవంబరు 24(చైతన్యరథం): ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో తనపాత్ర బయటపడుతుందన్న భయం, ఎక్కడ తన అల్లుడిలా తీహార్ జైల్లో ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుందోనన్న వణుకుతోనే ఏ2 విజయ సాయిరెడ్డి ఫోన్ పోయిందని నాటకాలు ఆడుతున్నా డని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమా మహేశ్వరరావు మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం జరిగిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... వీవీఐపీ జోన్ తాడేపల్లి ప్యాలెస్‌లో విజయసాయి ఫోన్ తస్కరించడం సాధ్యమ య్యేపనేనా? వీరప్పన్ ఇంట్లో గంధపుచెక్కలు,తాడేపల్లి ప్యాలెస్‌లో ఫోన్ దొంగిలించడం అంతతేలికా? ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో తన పాత్ర బయట పడుతుందనే ఏ2 కొత్తనాటకానికి తెరలేపాడు. లిక్కర్ స్కామ్‌లో ప్రమే యమున్న విజయసాయిరెడ్డి అల్లుడు ఇప్పటికే తీహార్ జైల్లో ఉన్నాడు. లిక్కర్ స్కామ్‌లోని నిందితులు ఇప్ప టికే 140ఫోన్లు మార్చారని ఈడీ రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొంది. స్కామ్‌లో కీలక వ్యక్తి శరత్‌చంద్రారెడ్డి ఒక్కడే 30 ఫోన్లు మార్చాడని ఈడీ చెప్పింది. ఢిల్లీలో ఉండి లిక్కర్ స్కామ్‌లో విచారణకు హాజరైనప్పుడు విజయసాయిరెడ్డి మొబైల్ పోవడం అనుమానాలకు తావిస్తోంది. ఈడీ తన అల్లుడిని విచారించినప్పుడు 140ఫోన్లు మార్చారని ఈడీ రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొ న్నప్పుడు పోని విజయసాయి ఫోన్ తాడేపల్లి ప్యాలెస్‌లో పోవడమేంటి?

### ఈడీ అధికారులు కుమ్ముతారన్న భయంతోనే ఈ నాటకాలు

ఢిల్లీలో ఫోన్ పోయిందంటే ఈడీ అధికారులు ఎక్కడకుమ్ముతారోనన్న భయంతోనే ఏ2తాడేపల్లి వచ్చి నాటకాలు మొదలెట్టాడు. ఆధారాలు రూపుమాపడాని కి, ఈడీని తప్పుదోవపట్టించానికే ఈనాటకం. విజయ సాయి ఫోన్ నిజంగానే పోయిందా లేక ఆయన్ని తన్ని జగన్ లాక్కున్నాడా? గతంలో అవినీతి, అక్రమార్జన కేసుల్లో ఏ1, ఏ2లు చంచల్ గూడ జైల్లో ఉన్నారు. మళ్లీ తానెక్కడ తీహార్ జైలుకు పోవాల్సివస్తుందోనన్న భయంతోనే విజయసాయి నక్కజిత్తులు ప్రదర్శిస్తున్నా డు. ఈడీ అధికారులు విజయసాయి వంటి క్రిమినల్స్ ను సాధారణ నేరస్తుల్లా ట్రీట్ చేయకూడదు. ఏపీ సీఐడీ అధికారులు గతంలో ఎంపీ రఘురామ కృష్ణం రాజు విషయంలో వ్యవహరించిన మాదిరిగా ఈడీ వ్యవహరిస్తే విజయసాయి ఫోన్ గంటలో బయట పడుతుంది. ఐఫోన్ ఎక్కడైనా పోతే,ఆప్షన్ ద్వారా అది ఎక్కడుందో ట్రాక్ చేయవచ్చు. అలాంటిది జేగ్యాంగ్ సాంకేతికతను, విచారణ సంస్థలను తప్పుదోవ పట్టిం చేలా అతితెలివితేటలు ప్రదర్శిస్తోంది. విచారణలో భాగంగా ఈడీ విజయసాయిరెడ్డి అల్లుడిని వీర బాదు డుబాది,అతన్నుంచి నిజాలు రాబట్టగానే విజయసాయి ఫోన్ పోవడం నిజంగా గిమ్మిక్కే. అల్లుడిని పీకినట్టే తనను ఎక్కడ పీకుతారోనన్న భయంతోనే మామ ఫోన్ పోగొట్టుకున్నాడనిపిస్తోంది. 4ఏళ్ల నుంచిభద్రంగా ఉన్న ఫోన్ ఇప్పుడే ఎందుకుపోయింది? విజయసాయిని ఈడీ తక్షణమే అదుపులోకి తీసుకోవాలి.

ఆధారాలు రూపుమాపడానికి ప్రయత్నించడం చాలా పెద్దనేరం. లిక్కర్ స్కామ్ సూత్రధారులు, పాత్ర ధారులు, డబ్బును దాచిన బంకర్ల సమాచారం, ఇత రత్రా వివరాలన్నీ విజయసాయి ఫోన్‌లో ఉన్నాయి. దర్యాప్తు సంస్థలను ప్రభావితం చేయడంలో ఆరితేరిన వాడు ఏ2 అని, ఈ వ్యవహారంపై ఈడీ గట్టిగాదృష్టి పెట్టాలని కోరుతున్నాం. ఎందుకంటే ఏ1, ఏ2లవి క్రిమినల్ మైండ్స్, మాస్టర్ ప్లాన్లకు గతంలో సీబీఐ లాంటి విభాగమే నోరెళ్లబెట్టింది. అంతతేలిగ్గా విజయ సాయి బయటపడే రకం కాదు, గతంలో సీబీఐ పిచ్చ కొట్టుడు కొట్టి నిజాలు రాబట్టింది. విజయసాయితో బంధుత్వం కలుపుకున్నాకే అరబిందో సంస్థ లిక్కర్ అమ్ముకునే స్థితికి వచ్చింది. ఫోన్ తన జేబులో ఉంచు కొని పోయిందనిచెప్పినా తాడేపల్లి పోలీసులు విజయ సాయిరెడ్డి చెప్పినట్లే చేస్తారని బొండా ఉమామహేశ్వర రావు చెప్పారు.

# ఆక్వా రంగంపై జగన్‌రెడ్డి విషం

## తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి



అమరావతి, నవంబరు 24(చైతన్యరథం):

ఆక్వా రంగంపై జగన్‌రెడ్డి విషం చిమ్ముతున్నారని తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చాక ల్యాండ్ సాండ్ వైన్ మైన్ గంజాయి డ్రగ్స్‌తో రాష్ట్రాన్ని భ్రష్ట పట్టించారు. ఇప్పుడు ఆక్వా రంగాన్ని కూడా భ్రష్టు పెట్టించేందుకు సిద్ధం అయ్యారు. తెలుగుదేశం ప్రభుత్వం ఆహ్వానం ప్రోత్సహించేందుకు విద్యుత్, ఎరువులు, ఫీడ్ పై సబ్సిడీలు ఇచ్చింది.

అలాంటి పరిస్థితి నుండి జగన్ రెడ్డి అస్తవ్యస్తం చేశారు. అర ఎకరం, ఎకరం, రెండు ఎకరాలు సాగు చేసే రైతాంత ప్రభుత్వ విధానాలతో అవస్థలు పడుతున్నారు గతంలో రూ.10 వేలు వచ్చే కరెంట్ బిల్లు ఇప్పుడు 45 నుంచి 50 వేలు వస్తుంది. జగన్ రెడ్డి అరాచక విధానాలు అసమర్ధ నిర్ణయాలతో ఆక్వా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతులు ఆపసోపాలపడి మెరుగైన దిగుబడులు సాధించిన వాటిని ఎక్స్పోర్ట్ చేసేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది ముమ్మాటికి జగన్ రెడ్డి ప్రభుత్వం అసమర్ధతే. ఆక్వా రంగం పురోగతి సాధించాలంటే తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిందేనని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# అవినీతి, కబ్జాలు, అక్రమ కేసులే జగన్ తెచ్చిన విప్లవాత్మక మార్పులు

- జగన్ రెడ్డి ఫోటోల కోసమే భూపత్రాలు
- శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు

అమరావతి, నవంబరు 24(చైతన్యరథం): అబద్ధాలు, అసత్యాలు, ఆత్మ ద్రోహాలే తప్ప మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రాభివృద్ధి కోసం జగన్‌రెడ్డి చేసింది శూన్యం అని తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. అవినీతి, అక్రమ కేసులు, భూకబ్జాలే ఆయన తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులని గురువారం ఆయన ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తానని అధికారంలోకి వచ్చి అప్పులపాలు చేసి అన్ని రంగాల్లో నాశనం చేశారన్నారు. జగన్‌రెడ్డి పరిపాలన అద్భుతంగా ఉంటే బహిరంగ సభల్లో బారికేడ్లు దూకి ప్రజలు పారిపోవలసిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి నోరు తెరవగానే గోడలెందుకు దూకుతున్నారని అడిగారు. బెదిరింపులకు, ప్రలోభాలకు గురిచేసినా, పోలీసులను కాపలా పెట్టినా సభ నుంచి ప్రజలు పారిపోతున్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.



కిలోమీటర్ల మేర బారికేడ్లు ఏర్పాటు చేయవలసిన అవసరం ఏంటని అడిగారు. మీరు బహిరంగ సభలకు వస్తున్నారంటే చుట్టుపక్కల బారికేడ్లు, పాఠశాలలు మూసివేయడం మీ అభద్రతా భావానికి నిదర్శనం అని విమర్శించారు. ముఖ్యమంత్రి సభకుమూడు రోజుల ముందు పాఠశాలలు, దుకాణాలు మూసివేయడం గతంలో ఎన్నడైనా జరిగిందా అని అడిగారు. డ్వాక్రా సంఘాలను, మహిళలను, విద్యార్థులను బెదిరించి బహిరంగ సభలకు తెచ్చుకోవడమేనా మీరు చేస్తున్న అభివృద్ధి అని ప్రశ్నించారు.

## ప్రజాసంక్షేమ పథకాలను రద్దు చేసి నిరంకుశ పాలన

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మంచి పనులు చేస్తున్నామని ప్రజలకు గొప్పలు చెబుతున్నారు, ఆర్థిక, సామాజిక అభివృద్ధికి సంబంధించి ఒక్క పథకాన్నయినా అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన పథకాలను రద్దు చేసి 42 నెలలుగా నిరంకుశ ఫాసిస్టు పాలనతో అరాచకం సృష్టిస్తున్నారు.

ఇదేం ఖర్మ రాష్ట్రానికి అంటూ బాధపడని వర్గం అంటూ రాష్ట్రంలో లేదన్నారు. చేతివృత్తుల నుంచి పారిశ్రామికవేత్తల వరకు, రైతుల నుంచి కార్మికుల వరకు అందరూ మీకు వీడ్కోలు చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

## జగన్ రెడ్డి ఫోటోల కోసమే భూపత్రాలు

జగన్ ప్రచార పిచ్చి తారాస్థాయికి చేరింది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుచేసి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని పాలకులు కోరుకుంటారని, కానీ, జగన్‌రెడ్డి మాత్రం తన ఫోటోలతో చరిత్రలో నిలిచిపోవాలని కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. భూహక్కు పత్రాలు, పాస్ పుస్తకాలపై, పొలాల్లోని సరిహద్దు రాళ్లపై కూడా జగన్ ఫోటోలు ఉండాలనడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. రైతులకు పాస్ పుస్తకాలు ఇవ్వడమనేది దశాబ్దాల కాలం నుంచి అమల్లో ఉందని తెలిపారు. ఇప్పుడు కొత్తగా జగన్ ఫోటో వేసి పాస్ పుస్తకాలు ఇవ్వడమేంటని ప్రశ్నించారు.

ఖాళీగా ఉన్న భూములను గుర్తించి భూకబ్జాలకు పాల్పడేందుకే భూముల రీసర్వే చేస్తున్నారని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ సర్వే సరిహద్దుల చట్టం 1921, భూ హక్కుల చట్టం 1971, రీసర్వే అండ్ ల్యాండ్ రిజిష్టర్‌ను అనేకసార్లు సవరణ చేసి జగన్ ప్రభుత్వం భూ ఆక్రమాలకు తెరలేపిందన్నారు. జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం అంటే ఏంటి? ప్రజల భూములపై జగన్‌రెడ్డి హక్కా? యాజమాన్య హక్కులను మార్చే అధికారం ఎవరిచ్చారు అని అడిగారు. ప్రభుత్వ తీరుపై ప్రజలు భయాందోళనకు గురవుతున్నట్లు యనమల రామకృష్ణుడు తెలిపారు.

# ఆక్వా రైతులను నిండా ముంచుతోన్న జగన్ ప్రభుత్వం

## మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



అమరావతి, నవంబరు 24(చైతన్యరథం): అనేక నిబంధనలతో ఆక్వారైతులను జగన్ ప్రభుత్వం నిండా ముంచుతోందని తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని ఆక్వా ఎగుమతుల్లో 60శాతం ఏపీ నుంచే జరుగుతున్నట్లు తెలిపారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో 'ఇదేం ఖర్మ ఆక్వా రైతాంగానికి' పేరుతో గురువారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చంద్రబాబు హయాంలో జోన్‌తో సంబంధం లేకుండా యూనిట్ విద్యుత్ రూ.2కే అందించినట్లు తెలిపారు. 2003లో యూనిట్ కు 90 పైసలు చేశారని, వైఎస్, కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో రూ.3.80 వరకు తీసుకెళ్లారని వివరించారు. జగన్ రెడ్డి వచ్చిన తర్వాత అనేక నిబంధనలతో ఆక్వా రైతులను అనే విధాల ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. సీడ్ యాక్ట్, ఆక్వా డెవలప్ మెంట్ యాక్ట్ తెచ్చింది వ్యాపారులకు మేలు చేయడానికేనన్నారు. సోయా బీన్ ఇప్పుడు రూ.40కే వస్తున్నా ఫీడ్ ధరలు ఎందుకు తగ్గడం లేదని ప్రశ్నించారు. మంత్రుల కమిటీ ఏం చేస్తోందని అడిగారు. అక్టోబరు 17న 100 కౌంట్ రూ.240కి ఎందుకు ఫిక్స్ చేశారని ప్రశ్నించారు. ఆ తరువాత రూ.180కి పడిపోయిందని, మళ్లీ మీటింగ్ పెట్టి రూ.210 చేశారని వివరించారు. ధరల స్థిరీకరణ నిధి ఏం చేశారని ప్రశ్నించారు. వ్యవసాయం చేయలేక రైతులు కాడి వదిలేస్తున్నారని, ఆక్వాకు వస్తే నష్టాలపాలవుతున్నారన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ, డ్రిప్ ఇరిగేషన్, మైక్రో న్యూట్రియంట్స్, మైక్రో ఇరిగేషన్‌ను అటకెక్కించారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా అరకొర ఇస్తూ, మిగతా కార్యక్రమాలన్నీ అటకెక్కించారన్నారు. కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలను పట్టించుకోవడం లేదని,రాష్ట్ర వాటా ఇవ్వకుండా వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దుయ్యబట్టారు.



# అప్పుల్లో ఏపీ నంబర్ 1

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి, నవంబరు 24(చైతన్యరథం): అప్పులు చేయడంలో దేశంలో మన రాష్ట్రం నెంబర్ 1గా నిలిచిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. జగన్‌రెడ్డికి చరిత్రలో మిగిలేది చెత్త పేజీయేనని గురువారం ఆయన ట్వీట్ చేశారు. కేంద్రాన్ని, కాగ్‌ను, కోర్టులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. అన్నిటికంటే ముఖ్యంగా నమ్మి ఓట్లు వేసిన ప్రజలనే మోసంచేస్తున్నారని ధ్వజమెత్తారు. తాత్కాలికంగా ఈమోసాలు బయటపడక పోవచ్చు కానీ, ప్రజలు వాస్తవాలు గ్రహించిన రోజు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రజల ఆస్తులు కరిగించేసి, కొండల్ని మింగేసి, ప్రజలనెత్తిపై లక్షలాది రూపాయల అప్పుపెట్టిన జగన్‌రెడ్డికిచరిత్రలో మిగిలేది చెత్త పేజీయేనని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# కాకాణి ఫైళ్ల కేసు సీబీఐ విచారణకు ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నాం

## కాకాణి గోవర్ధన్‌ను మంత్రి మండలి నుంచి బర్తరఫ్ చేయాలి • మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



అమరావతి, నవంబరు 24(చైతన్యరథం): నెల్లూరు కోర్టులో కాకాణి గోవర్ధన్ రెడ్డి కేసు ఫైళ్లు చోరీకి గురైన ఘటనపై హైకోర్టు ధర్మాసనం సీబీఐ విచారణకు ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నామని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా.. .. దేనికైనా దిగజారే మనస్తత్వం కలిగిన గోవర్ధన్ రెడ్డి మంత్రి పదవికి రాజీనామా చేస్తాడని నేననుకోవడం లేదు. ఘోరమైన నేరాలు చేసిన కాకాణి గోవర్ధన్ రెడ్డి లాంటి వ్యక్తి వ్యవసాయశాఖ మంత్రిగా రైతులకు న్యాయంచేసే పరిస్థితి లేదు.

తక్షణమే ఆయన్ని మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలి. న్యాయవ్యవస్థకే మాయని మచ్చ తెచ్చిన ఈ కేసులో సీబీఐ విచారణను హైకోర్టు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ప్రధాన న్యాయమూర్తికి విజ్ఞప్తి చేస్తున్నాను. కీలక కేసు డాక్యుమెంట్లు మాయం కావడాన్ని పాత ఇనుము దొంగల పనిగా తేల్చిన ఎస్పీ విజయరావుతో పాటు మరికొందరు అధికారులు నెల్లూరులో ఉంటే సీబీఐ విచారణ సక్రమంగా జరిగే పరిస్థితి లేదు. నాకు, నా కుటుంబానికి విదేశాల్లో వెయ్యి కోట్ల ఆస్తులున్నాయని 2016లో సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డి నకిలీ పత్రాలు సృష్టించారు.

విదేశాలకు వెళ్లినట్లు వీసాలు, పాసు పోర్టులు, ఇమ్మిగ్రేషన్ స్టాంపులతో పాటు అక్కడి బ్యాంకుల్లో నగదు నిల్వలున్నట్లు, ఫాంహౌస్‌లు ఇతర ఆస్తులున్నట్లు నకిలీ పత్రాలు చూపించారు. ఆ నకిలీ డాక్యుమెంట్లపై అప్పుడే నేను పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారణ జరిపారు. డాక్యుమెంట్లు తయారు చేసిన ముఠాను అప్పట్లోనే పోలీసులు అరెస్ట్ చేశారు. వాటిని చేయించిన కాకాణి సుప్రీం కోర్టుకు వెళ్లి కండీషన్ బెయిల్ తెచ్చుకున్నారు. ఆ కేసుకు సంబంధించిన డాక్యుమెంట్లు, పోలీసులు సేకరించిన సాక్ష్యాలు, ఆధారాలను కోర్టులో సమర్పించారు.

### మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తెల్లారే ఫైళ్లు మాయం

కాకాణి గోవర్ధన్ రెడ్డి ఈ ఏడాది ఏప్రిల్ 11న మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఆ తెల్లారే అంటే, 13వ తేదీ కోర్టులోని ఆ కేసు ఫైళ్లు చోరీకి గురయ్యాయి. కోర్టులో ఉన్న కాకాణి కేసు ఆధారాలు చోరీకి గురికావడాన్ని హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ తీవ్రమైనదిగా పరిగణించి సుమోటోగా కేసు స్వీకరించింది. నెల్లూరు కోర్టులో కేసు ఫైళ్ల చోరీ కేసు విచారణను సీబీఐకి అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఏపీలోని సిఐడీ, విజిలెన్స్ తదితర విభాగాలతో పాటు సాధారణ పోలీసులపైన కూడా హైకోర్టుకు నమ్మకం లేదని ఈ రోజు రుజువైంది. నకిలీ డాక్యుమెంట్ల విషయంలో నేను దాఖలు చేసిన సివిల్, క్రిమినల్, పరువు నష్టం దావాల విచారణ కూడా కోర్టులో కొనసాగుతోంది. కాకాణి గోవర్ధన్ రెడ్డిపై ఈ కేసే కాదు నకిలీ మద్యం కేసులు కూడా ఉన్నాయి. 2014లో ఆయన పంచిన నకిలీ మద్యం తాగి అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ప్రజాప్రతినిధుల కేసుల్లో విచారణ త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి విచారణ జరుపుతున్నారు. కాకాణి కేసు విచారణ కూడా ఆ కోర్టులో పెండింగ్ లో ఉండగా సాక్ష్యాధారాలు, ఇతర డాక్యుమెంట్లను నెల్లూరులో ఎందుకు ఉంచారు?

11 కోర్టుల్లో వేలాది కేసులకు సంబంధించిన ఫైళ్లు ఉండగా పాత ఇనుము దొంగలకు కాకాణి కేసు ఫైలే దొరికిందా? పోలీసు అధికారుల్లో కొందరు అధికార పార్టీ నేతల అడుగులకు మడుగులు ఒత్తుతున్నారనేందుకు ఈ ఘటనే నిదర్శనం. నెల్లూరు కోర్టులో జరిగిన ఘటన న్యాయవ్యవస్థకే మాయని మచ్చ. సీబీఐ విచారణ కూడా ఏళ్ల తరబడి సాగకుండా త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని హైకోర్టును కోరుతున్నాను.

### కాకాణి తక్షణం రాజీనామాచేయాలి

ఢిల్లీలో విచారణలో ఉన్న ఓ కేసు ఫైలు కాల్చివేసి నట్లు గుర్తించి నిందితులకు అదనపు శిక్షను విధిస్తూ కోర్టు తీర్పుచెప్పింది. కాకాణి కేసు కూడా అలాంటిదే. ఆయన కూడా అలాంటి శిక్షకు అర్హులు. కాకాణికి కొంచెమైనా నైతిక విలువలు, మానవత్వం ఉంటే తక్షణమే మంత్రి పదవికి రాజీనామా చేయాలి. దేనికైనా దిగజారే మనస్తత్వం కలిగిన గోవర్ధన్ రెడ్డి రాజీనామా చేస్తాడని నేననుకోవడం లేదు. దళితుల భూమిని ఆక్రమించడం, రిటైర్డు ఉద్యోగుల ప్లాట్లను కబ్జా చేయడంతో పాటు పలు కేసుల్లో కాకాణి నిందితుడనే విషయం జగన్మోహన్‌రెడ్డికి తెలియదా అని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రశ్నించారు.

# ఎన్‌ఆర్ఐ టిడిపి ఎంపవర్ మెంట్ కోఆర్డినేటర్ల నియామకం

అమరావతి (చైతన్యరథం), నవంబర్ 24: అమెరికా, గల్ఫ్ దేశాల్లో ఎన్‌ఆర్ఐ టిడిపి రీజనల్ ఎంపవర్ మెంట్ కోఆర్డినేటర్లను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం ఉత్తర్వులు జారీచేశారు. ఎన్‌ఆర్ఐ టిడిపి నార్త్ అమెరికా రీజియన్ ఎంపవర్ మెంట్ కోఆర్డినేటర్ గా మల్లిక్ మేదరమెట్ల, కువైట్, ఖతార్, ఒమన్, బహ్రెయిన్ లు పరిధిగా గల గల్ఫ్ విభాగానికి కోఆర్డినేటర్‌గా సుధాకర్ కుదరవల్లి, యుఎఇ, సౌదీ అరేబియా పరిధిగా గల గల్ఫ్ విభాగానికి తులసికుమార్ ముక్కు కోఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. ఏపి నుంచి ఆయా దేశాలకు వచ్చే విద్యార్థులకు సహాయకారిగా ఉంటూ సేవలందించాల్సిందిగా అచ్చెన్నాయుడు కోరారు.



మల్లిక్ మేదరమెట్ల



సుధాకర్ కుదరవల్లి



తులసికుమార్ ముక్కు

# విద్యుత్ సబ్సిడీ ఇవ్వకుండా జగన్ ప్రభుత్వం మోసం

- ప్రభుత్వ వేధింపుల వల్ల రైతుల ఆత్మహత్యలు
- నీరుగారిపోతున్న రొయ్యల వ్యాపారం
- ఆక్వా సమస్యలు, అభివృద్ధిపై 'నాడు-నేడు' పెట్టే ధైర్యం ఉందా?
- 'ఇదేంఖర్మ ఆక్వా రైతాంగానికి' సదస్సులో బాధలు వెల్లడి







అమరావతి, నవంబరు 24 (చైతన్యరథం): ఆక్వా రైతులకు అత్యంత ప్రధానమైనది విద్యుత్ అని, జగన్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ సబ్సిడీ ఇవ్వకుండా మోసం చేస్తోందని ఆక్వా రైతులు గగ్గోలు పెడుతున్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో 'ఇదేం ఖర్మ ఆక్వా రైతాంగానికి' పేరుతో గురువారం నిర్వహించిన సదస్సులో ఆక్వా రైతులు తమ బాధలను వివరించారు. చంద్రబాబు నాయుడు పాలనలో ఆక్వా రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు ఉచితంగా అందిస్తే, ఆ ట్రాన్స్ ఫార్మర్లకు రిపేర్లు చేయడానికి కూడా ప్రస్తుత ప్రభుత్వం ముందుకు రావడం లేదని ఆక్వా రైతు కొల్లూరు సత్యన్నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో విద్యుత్ సబ్సిడీలపై నాడు జగన్ రెడ్డి ఎంతగానో అవహేళన చేశారని, ఇప్పుడు అసలు సబ్సిడీ ఇవ్వకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. అంతే కాకుండా, ఎప్పుడో రెండేళ్ల క్రితం వినియోగించుకున్న విద్యుత్ రీడింగ్ తప్పుగా వచ్చిందని, ఇప్పుడు లక్షల్లో జరిమానాలు విధిస్తున్నారని వాపోయారు. రైతులంటే ప్రభుత్వానికి ఎంత చిన్న చూపంటని ప్రశ్నించారు. విరిగిపోయిన విద్యుత్ స్తంభాలను మార్చడంలేదని చెప్పారు. రైతులే మరమ్మతులు చేసుకోవాలని చెబుతున్నారన్నారు. మరోవైపు ఆక్వా సాగుకు కీలకమైన సోయా ధర తగ్గుతుంటే, ఫీడ్ ధరలు పెంచుతున్నారని చెప్పారు. మరోవైపు రొయ్యల ధరలు పతనం అవుతున్నాయనినారు. గతంలో ఒక్కో రైతు టన్నుల కొద్దీ రొయ్యలు ఎంతో సులువుగా అమ్మితే, ఇప్పుడు అమ్మకాలకు కూడా అవస్థలు పడుతున్నారని తెలిపారు. 60 కౌంట్ రొయ్యలకు రూ.225 ఇస్తామని, అది కూడా మూడు నెలల తర్వాత ఇస్తామంటూ వైసీపీ దళారులు బేరాలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫీడ్ కొనుగోళ్లు తగ్గాయని, రైతులు రొయ్యల సాగుకు ముందుకు రావడం లేదన్నది స్పష్టంగా తెలుస్తోందని చెప్పారు. ఈ ప్రభావంతో బ్యాంకులు రుణాలిచ్చేందుకు కూడా వెనకాడుతున్నాయన్నారు. చెరువుల్ని రెన్యూవల్ చేయడం కోసం కూడా రైతుల్ని అధికారులు ముప్పుతిప్పలు పెడుతున్నారని వాపోయారు. గతంలో రెన్యూవల్ చేయమంటే స్టాంప్ వేసి రెన్యూవల్ చేసేసేవారని, ఇప్పుడు అధికారుల చుట్టూ ఐదారు నెలల తిరగాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. పదేపదే తిరగలేక ఇబ్బంది పడుతున్నవారు కొందరైతే, ప్రభుత్వ వేధింపులు భరించలేక కొందరు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు సత్యన్నారాయణ తెలిపారు.

## నీరుగారిపోతున్న రొయ్యల వ్యాపారం

చంద్రబాబు హయాంలో మీసం మెలేసిన రొయ్యల వ్యాపారం ప్రస్తుతం నీరుగారిపోతోందని కైకలూరుకు చెందిన ఆక్వా రైతు త్రినాథ రాజు చెప్పారు. ఆక్వా రైతులకు ఇదేం ఖర్మ అని వాపోయారు. జగన్‌రెడ్డి పాలనలో ఒక్కో రంగం నిర్వీర్యమైపోతోందన్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాల్సింది పోయి, జగన్ రెడ్డి పెంచుతూ ముప్పతిప్పలు పెడుతున్నారని మండిపడ్డారు. రైతులు అవస్థలు పడి దిగుబడి సాధించినా, కొనుగోలు చేసే పరిస్థితి లేదని చెప్పారు. ధాన్యం రైతుల్ని ఎలా ముప్పతిప్పలు పెట్టి పంట మొత్తాన్ని కొంటున్నారో, ఆక్వాను కూడా అదే విధంగా హస్తగతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో జగన్ రెడ్డి గ్యాంగ్ కిలోకు రూ.20 చొప్పున కమిషన్ దండుకుంటున్నట్లు చెప్పారు. మేతపై భారం మోపుతున్నారని, పంటపై కమీషన్ కొట్టేస్తున్నారని మండిపడ్డారు. రైతుల నుంచి ధాన్యం తీసుకుని డబ్బులివ్వలేదని చెప్పారు. మరోవైపు మిల్లర్ల వద్ద బియ్యం తీసుకుని వారికి కూడా డబ్బులివ్వడం లేదని త్రినాథ రాజు చెప్పారు.

## ఆక్వా పంట అమ్ముకునే పరిస్థితి లేదు

గతంలో రొయ్యల దిగుబడి పెంచాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారని, ఇప్పుడు ఆక్వా రైతులు తమ పంట అమ్ముకునే పరిస్థితి లేదని టంగుటూరుకు చెందిన కస్తుర్తి భాస్కర్ రాజు వాపోయారు. రైతుల వద్ద స్టోరేజీ ప్లాంట్లు లేవని తెలిసి కూడా వ్యాపారులు, దళారులు ఇబ్బందులు పెడుతున్నారని చెప్పారు. మరోవైపు ట్రాన్స్ ఫార్మర్ కావాలంటే కమీషన్ ఇవ్వాల్సిందే అని అంటున్నార న్నారు. గతంలో ఉచితంగా ట్రాన్స్ ఫార్మర్లు ఇచ్చి, విద్యుత్ లైన్లు వేస్తే, ఇప్పుడు లైన్ల మరమ్మతులకు కూడా దిక్కు లేకుండా పోయిందని చెప్పారు.

## ఆక్వా సమస్యలు, అభివద్ధిపై 'నాడు-నేడు' పెట్టే ధైర్యం ఉందా?

జగన్‌రెడ్డి 'నాడు - నేడు' అంటూ హడావుడి చేస్తున్నారని, ఆక్వా సమస్యలు, పురోభివృద్ధిపై 'నాడు-నేడు' పెట్టే ధైర్యం ఉందా అని నెల్లూరుకు చెందిన రావూరి రాధాకృష్ణ నాయుడు సవాల్ విసిరారు. కేంద్రం ఇచ్చే రూ.4,500 కోట్ల కోసం వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టి రైతుల్ని నిండా ముంచుతున్నారని మండిపడ్డారు. ఆక్వా ఫీడ్ ధరలు భారీగా పెంచేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. జగన్ రెడ్డి జే ట్యాక్స్ కారణంగా ఫీడ్ ధరలు పెంచుకుంటూ పోతున్నారని చెప్పారు. అధికార పార్టీ నేతలు సిండికేట్‌గా మారి రైతుల్ని దగా చేస్తున్నారని రాధాకృష్ణ నాయుడు వాపోయారు.



# సంక్షేమ హాస్టళ్ల పోరుబాటలో సమస్యల వెల్లువ!

## టిఎన్ ఎస్ఎఫ్ నేతల ఎదుట విద్యార్థుల ఏకరువు ◆ విద్యార్థుల తరపున పోరాడతామని నేతల ప్రతిన



(చైతన్యరథం నెట్ వర్క్, అమరావతి)

టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యాన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సంక్షేమ హాస్టళ్ల పోరుబాట కార్యక్రమానికి విద్యార్థులనుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. హాస్టళ్ల పరిశీలనకు వెళ్లిన టిఎన్ఎస్ఎఫ్ నేతల ఎదుట విద్యార్థినీ విద్యార్థులు తమ గోడువెళ్లబోసుకుంటున్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో తాగునీటి నుంచి టాయ్ లెట్ల వరకు అన్ని సమస్యలే దర్శనమిస్తున్నాయి. పలుచోట్ల టిఎన్ఎస్ఎఫ్ నేతలు విద్యార్థులతో కలిసి హాస్టళ్లలోనే రాత్రివేళ బసచేసి సమస్యలు తెలుసుకుంటున్నారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించేవరకు వివిధ రూపాల్లో ఆందోళనలు కొనసాగిస్తామని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ స్పష్టంచేశారు. ఆందోళన కార్యక్రమాల్లో తొలివిడతగా డిసెంబర్ 5వతేదీన రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడికి పిలుపునిచ్చారు. ఇదిలావుండగా టిఎన్ఎస్ఎఫ్ నేతల పోరుబాటతో ప్రభుత్వపెద్దల్లో ఆందోళన మొదలైంది. విద్యార్థి సంఘనాయకులు హాస్టళ్లను సందర్శనను నిషేధిస్తూ సాంఘిక సంక్షేమ కార్యదర్శి కాంతిలాల్ దండే ఏకంగా ఓమెమోనే జారీచేశారు. సంక్షేమ హాస్టల్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా చిత్తూరు జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం పెద్దమండ్యం మండలం కలిచెర్ల బీసీ హాస్టల్‌కు వెళ్లిన టిఎన్ఎస్ఎఫ్ బృందాన్ని పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. నిషేధ ఉత్తర్వులను పట్టించుకోకుండా టిఎన్ఎస్ఎఫ్ నేతలు ఇవేమీ పట్టించుకోకుండా విద్యార్థులతో మమేకమవుతూ ముందుకు సాగుతున్నారు.

### బుట్టాయగూడెం ఆందోళన

విద్యార్థి సంఘాలనేతలకు పాఠశాలలో ప్రవేశం లేదని ఉత్తర్వులు ఇవ్వడం కాదు. చేతనైతే గిరిజన సంక్షేమ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని ఏలూరు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పెనుబోయిన మహేష్ సవాల్‌విసిరారు. మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో తెలుగు విద్యార్థి సంక్షేమహాస్టల్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా గురువారం పోలవరం నియోజవర్గంలోని బుట్టాయిగూడెం మండలం కోటరామచంద్రపురం ఐటిడిఏ హాస్టల్‌ను పరిశీలనకు వెళ్లారు. ఐటీడీఏ ఏపీవో పరిశీలనకు విద్యార్థి సంఘాలకు అనుమతి ఇవ్వలేదు. ఐటీడీఏలోకి అనుమతి నిరాకరించడంతో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఐటిడిఏ ఏపీఓకి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పారేపల్లి నరేష్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి మణి మట్టే, ఏలూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి పారేపల్లి పవన్‌కుమార్, కొయ్యలగూడెం మండలం అధ్యక్షులు తంకట రాకేష్, జంగారెడ్డిగూడెం పట్టణ అధ్యక్షులు గాలి చైతన్య, ప్రధాన కార్యదర్శి నాయుడు పవన్, ఉపాధ్యక్షులు అడగాళ్ల జగత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

### గుంటూరులో...

టిఎన్ఎస్ఎఫ్ సంక్షేమ హాస్టల్లో పోరుబాటలో భాగంగా గుంటూరు బ్రాడీపేట బీసీ సంక్షేమ హాస్టల్‌ని తెలుగు విద్యార్థి గుంటూరు జిల్లా అధ్యక్షులు మన్నవ వంశీకృష్ణ, ఇతర నేతలు సందర్శించారు. సంక్షేమ హాస్టల్లో పురుగులతో కూడిన అన్నాన్ని పెడుతున్నారని నాయకులు మండిపడ్డారు. శిధిలా వ్యవస్థలో ఉన్న హాస్టల్ భవనాలను పునర్మించాలని డిమాండ్ చేశారు. వసతి గృహాల్లో సీసీ కెమెరాలు, వాచ్‌మెన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా తెలుగువిద్యార్థి ప్రధానకార్యదర్శి పినపాటి జీవన్ ,తెలుగు విద్యార్థి రాష్ట్ర కార్యదర్శి ధర్మతేజ,తెలుగు విద్యార్థి ప్రచార కార్యదర్శి కన్యధార హరీష్, తెలుగు విద్యార్థి గుంటూరు జిల్లా నాయకులు నవీన్ సాయి, రాఘవ,నాగసాయి,దిలీప్, శ్రీను పాల్గొన్నారు.

### చీరాలలో...

బాపట్ల పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మొవ్వ శరత్‌చంద్ర ఆధ్వర్యంలో సంక్షేమహాస్టల్ పోరుబాటలో భాగంగా చీరాల నియోజకవర్గం పేరాలటౌన్‌లోని ప్రభుత్వ గిరిజన కాలేజి హాస్టల్, బి.సి సంక్షేమ హాస్టళ్లను టిఎన్ఎస్ఎఫ్ నేతలు సందర్శించారు. ఇక్కడ విద్యార్థులు లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని టి.ఎన్.ఎస్.ఎఫ్ నేతలు విద్యార్థులకు తెలిపారు ఈకార్యక్రమం చీరాల టిఎన్ఎస్ఎఫ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహేంద్ర, వేమూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు బోరుగడ్డ ఆనంద్,ఉడత దేవేందర్ బాలాజీ, రాజాబాబు పాల్గొన్నారు.

### రాప్తాడులో...

టిఎన్ఎస్ఎఫ్ సంక్షేమ హాస్టల్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా రాప్తాడు నియోజకవర్గం చెన్నెకొత్తపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్ ను టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు సందర్శించారు, హాస్టల్‌లోత్రాగు నీరు లేక బాత్రూంకువాడే నీరే తాగు నీరుగా వాడుతున్నామని పిల్లలుపేర్కొన్నారు. బాత్రూంలు చాలా అధ్వానంగా ఉన్నాయని ఎప్పటికప్పుడు బాత్రూంలు క్లీన్ చేయడం లేదని, నెలకు ఒక్కసారి మాత్రమే క్లీన్ చేస్తున్నారని వారి బాధలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు కురుబ జగదీష్,రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షులు భార్గవ్‌గౌడ్,జిల్లా ఉపాధ్యక్షుడు బండారు భార్గవ్, జిల్లా ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ వెంకటాపురంఅభి, జిల్లా కార్యనిర్వహకర్యదర్శి ఈర్షద్, జిల్లా కార్యదర్శి పెద్దన్న, జిల్లా కార్యదర్శి నరేంద్ర, మూర్తి, రూరల్ మండల అధ్యక్షులు బుల్లెట్ రఫీ,కనగానపల్లి మండల అధ్యక్షులు మళ్లేల చైతన్య,పవన్ సభ్యులు పాల్గొ న్నారు.

### కురుపాంలో...

కురుపాం యస్‌సి హాస్టల్‌ను రాష్ట్ర టిఎన్ఎస్ ఎఫ్ మీడియా కో ఆర్డినేటర్ సుకేష్ చంద్ర పండా ఆధ్వర్యంలో టిఎన్ఎస్ఎఫ్, టిడిపి నేతలు సందర్శించారు. హాస్టల్ లోకి పాములు వస్తున్నాయని, వరండా పిల్లర్ కాలమ్స్ శిధిలమై కూలిపోయే స్థితిలో ఉన్నాయని, పిల్లలకు ఇప్పటివరకు దోమ తెరలు ఇవ్వలేదని నాయకులు తెలిపారు. సమస్యల పరిష్కారానికి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ కురుపాం మండల కన్వీనర్ కలిసెట్టి కొండయ్య, మాజీ మండల కన్వీనర్ చిలకలపల్లి వెంకటరావు, తెలుగుదేశంపార్టీ నాయకులు తాడంగి రామారావు,ఐటిడిపి కురుపాం మండల ఛాంపియన్ మీసాల ప్రశాంత్,గంగులు,గౌరీ ప్రసాద్,జనార్ధన్, జగదీష్, ప్రసన్న,అమిత్ ఆనంద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉరవకొండలో...

హాస్టల్ విద్యార్థుల సమస్యలపై టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్షేమ హాస్టళ్ల పోరుబాటలో భాగంగా అనంతపురం జిల్లా ఉరవకొండ సంక్షేమ హాస్టళ్లనునేతలు సందర్శించారు. ప్రభుత్వ మెడలు వంచైనా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని నేతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షుడు ప్యారం భరత్‌చౌదరి, అనంతపురం జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి సుధాకర్, నాయకులు బన్నీ, సాయి, రాజేష్ సోము పాల్గొన్నారు.

### మైదుకూరులో...

టీ.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు "సంక్షేమ హాస్టల్ల పోరుబాట" కార్యక్రమంలో భాగంగా కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ బాలుర వసతి హాస్టల్, ప్రభుత్వ బాలుర బీసీ హాస్టల్, ప్రభుత్వ బాలుర ఎస్.సి హాస్టల్‌ను టిఎన్ఎస్ఎఫ్ నేతలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో టీ.ఎన్.ఎస్.ఎఫ్ కడప పార్లమెంట్ అధ్యక్షులు గొరిగెనూరు సుధీర్‌రెడ్డి, మైదుకూరు నియోజకవర్గ అధ్యక్షుడు కటారి వీర రాజు, కడప పార్లమెంట్ ఉపాధ్యక్షులు పల్లె గంగాధర్,రెడ్డి భార్గవ్,పార్లమెంట్‌కార్యదర్శి భాను ప్రకాశ్, పార్ధసారథి, తిరలేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణం

తెలంగాణ తెలుగు దేశం పార్టీ



# జంటనగరాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయండి

- త్వరలో తెలంగాణావ్యాప్తంగా ఇంటింటికీ తెలుగుదేశం
- స్థానిక అభ్యర్థులను ముందుగానే ప్రకటిస్తాం
- టిడిపి కార్యకర్తలకు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపు

హైదరాబాద్ (చైతన్యరథం), నవంబర్ 24: జంటనగరాల్లో గెలుపే లక్ష్యంగా టిడిపి కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని తెలంగాణా టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు. టిడిపి సికింద్రాబాద్, హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గాల ముఖ్యనేతల సమావేశం సికింద్రాబాద్ పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు పిన్నమనేని సాయిబాబా అధ్యక్షతన గురువారం హైథరాబాద్ ఎన్టీఆర్ భవన్ లో జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన జ్ఞానేశ్వర్ రెండు పార్లమెంటు నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కాసాని మాట్లాడుతూ... జంటనగరాల్లో ఎక్కడ చూసినా చంద్రబాబు హయాంలో చేసిన అభివృద్ధి ఆనవాళ్లు కళ్లెదుట కనబడుతుంటాయి. వీటిని కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. రాబోయే ఎన్నికల్లో మిగిలిన పార్టీలకు దీటుగా పోటీపడి టిడిపి గెలుపుకోసం కష్టపడి పనిచేయాలి. పట్టుదలకు మారుపేరైన టిడిపి కార్యకర్తలు ఈ లక్ష్యాన్ని సాధిస్తారన్న నమ్మకం ఉంది. ప్రతిపార్లమెంటులో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పార్టీ బలోపేతంపై నాయకులతో కూలంకషంగా చర్చిస్తున్నాం.

### సభ్యత్వ లక్ష్యాన్ని అధిగమించాలి!

ప్రతి నియోజకవర్గానికి 35వేల సభ్యత్వ లక్ష్యాన్ని అధిగమించేందుకు నాయకులు కృషిచేయాలి. పటిష్టమైన కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి విలువకట్టలేని సంపద. టిడిపిలో కష్టపడిన వారికి తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుంది. గతంలోకి పర్టీకి దూరమైన వారితో సహా అనేకమంది టిడిపిలోకి రావడానికి ఆసక్తి చూపుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతివార్డు, డివిజన్ కు ముందుగానే అభ్యర్థులను ప్రకటిస్తాం. త్వరలో చేపట్టబోయే ఇంటింటికీ టిడిపి కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా పనిచేయాలి. ప్రతి ఇంటికి జెండాలు, కరపత్రాలతో వెళ్లి టిడిపి హయాంలో చేపట్టిన అభివృద్ధిపై ప్రజలను చైతన్యవంతులను చేయాలి. రాష్ట్రమంతా తెలుగుదేశం జెండా రెపరెపలాడుతూ తిరిగి గతవైభవం చేకూర్చేందుకు పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగాలని జ్ఞానేశ్వర్ కోరారు.

### తలసరి ఆదాయాన్ని పెంచిన ఘనత టిడిపిదే: రావుల

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... దేశంలో తలసరి ఆదాయంలో తెలంగాణా ముందుండటానికి టిడిపి హయాంలో చేసిన అభివృద్ధే కారణమని అన్నారు. తెలంగాణా రాష్ట్రానికి హైదరాబాద్ నుంచే 60శాతానికి పైగా ఆదాయం లభిస్తోంది. ఇందుకు చంద్రబాబు హయాంలో తెచ్చిన సైబరాబాద్, ఐటీ, ఫార్మా కంపెనీలే కారణం. ఒకప్పుడు కర్ఫ్యూ నగరంగా ఉన్న హైదరాబాద్ ఇప్పుడు కరోనాకు వ్యాక్సిన్ తయారుచేసే స్థాయికి ఎదిగిందంటే చంద్రబాబు దూరదృష్టితో నిర్మించిన జీనోమ్ వ్యాలీనే కారణం. ముషీరాబాద్ జైలుస్థానంలో చంద్రబాబు హయాంలో నిర్మించిన గాంధీ హాస్పటల్, టిమ్స్ బిల్డింగులు కరోనా సమయంలో వేలాదిమంది రోగులకు ఉపయోగపడ్డాయి. ఆఫ్రోఏషియన్ గేమ్స్ వంటి ప్రఖ్యాత క్రీడలను నిర్వహించిన సమయంలో గచ్చిబౌలి లాంటి స్టేడియంలను అభివృద్ధి చేశారు. చంద్రబాబు హయాంలో చేసిన అభివృద్ధికి సంబంధించి 26 ముఖ్య ప్రాజెక్టులను గుర్తించాం. వాటిపై కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలి. తెలంగాణాను అభివృద్ధి చేసింది టిడిపినే, టిడిపిని తెలంగాణా నుంచి ఎవరూ దూరం చేయలేరని చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నాలుగు పార్లమెంటు నియోజకవర్గాలకు సంబంధించి క విస్తృత స్థాయి సమావేశాన్ని త్వరలో నిర్వహించాలని నిర్ణయించాం. సభ్యత్వ నమోదుతో ప్రజాసమస్యలపై పోరాటాలని ఉధృతం చేయాలి. తెలుగుదేశం పార్టీకి పూర్వవైభం తెచ్చే యజ్ఞంలో అందరం భాగస్వాములవుతామని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో హైదరాబాద్ పార్లమెంటు అధ్యక్షుడు ఆలీ మస్కతి, జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన, నందమూరి సుహాసిని, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శులు అజీరా రాజునాయక్, గడ్డి పద్మావతి, ప్రదీప్ చౌదరి, జివిజి నాయుడు, షేక్ ఆరీఫ్, శ్రీనివాసులు నాయుడు, బిల్డర్ ప్రవీణ్, శ్రీపతి సతీష్, ఎంకె బోస్, పోలంపల్లి అశోక్, పెద్దోజు రవీంద్రాచారి, వల్లారపు శ్రీనివాసరావు, నాగు నాగేష్, షకీలారెడ్డి, నల్లెల కిషోర్, బాలరాజు గౌడ్, అంజద్ అలీఖాన్, డాక్టర్ భరత్ ప్రకాష్, డాక్టర్ ఎఎస్ రావు, జోగేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

టి.టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ సమక్షంలో చార్మినార్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖుడు షేక్ మహమ్మద్ నాయకత్వంలో ఎంఐఎం కార్యకర్తలు టిడిపిలో చేరారు. చాంద్రాయణగుట్ట నియోజకవర్గానికి చెందిన ఆర్. సద్గుణతోపాటు టిఆర్ ఎస్ మహిళా కార్యకర్తలు టిడిపిలో చేరారు. వీరందరికీ జ్ఞానేశ్వర్ పసుపు కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.



జాతీయం
NATIONAL NEWS

# మదర్సాలలో అన్ని మతాల వారికి ప్రవేశం

- ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్ అమలు
- ఉత్తరాఖండ్ వక్ఫ్ బోర్డు సంచలన నిర్ణయాలు



న్యూఢిల్లీ, నవంబరు 24: వచ్చే ఏడాది నుంచి మదర్సాలలో సిలబస్, యూనిఫామ్ విషయంలో భారీ మార్పులు తీసుకురానున్నట్లు ఉత్తరాఖండ్ వక్ఫ్ బోర్డ్ ప్రకటించింది. మదర్సాల ఆధునికీకరణ,బోధన మెరుగుపరచడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్‌ను ప్రవేశపెట్టడంతోపాటు డ్రెస్‌కోడ్‌లో మార్పులు తీసుకొస్తామని వక్ఫ్ బోర్డు చైర్మన్ షాదాబ్ షామ్స్ తెలిపారు. మదర్సాలలో అన్ని మతాల వారికి అడ్మిషన్లు ఇవ్వనున్నట్టు చెప్పారు. ఉత్తరాఖండ్‌లో వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో 103మదర్సాలు ఉన్నాయి. ఏడాది నుంచి మదర్సాలలో ఉదయం 6.30గంటల నుంచి 7.30వరకు గంట మాత్రమే మతపరమైన విద్యా బోధన ఉంటుంది. ఆ తర్వాత 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇతర పాఠశాలల మాదిరిగానే సాధారణ సబ్జెక్టులను బోధిస్తారు. తాజా నిర్ణయాల వల్ల మదర్సా విద్యార్థులు ప్రధాన విద్యా మాధ్యమంలోకి వెళతారని, వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని షాదాబ్ పేర్కొన్నారు. మదర్సాలకు వెళ్లే పిల్లలకు ఓ చేతిలో ఖురాన్, మరో చేతిలో ల్యాప్‌టాప్ ఉండాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

మదర్సాలలో హఫీజ్-ఇ-ఖురాన్ బోధనను నాలుగేళ్ల నుంచి పదేళ్లకు పెంచాలని నిర్ణయించినట్లు తెలిపారు. విద్యార్థులకు పరిపక్వత వచ్చిన తర్వాత వారు మతపరమైన విద్యాను కొనసాగించాలా? డాకర్టు, ఇంజినీర్లు కావాలా? అన్నది నిర్ణయించుకుంటారని చెప్పారు.ఆధునిక మదర్సాలకోసం తమవంతు సాయమందిస్తామని ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి, మైనారిటీ వ్యవహారాలశాఖ మంత్రి చందన్ రామ్‌దాస్ బోర్డుకు హామీ ఇచ్చారు.

## రాజస్థాన్ కాంగ్రెస్‌లో ముదురుతోన్న అంతర్గత పోరు

### సచిన్ పైలట్ నమ్మక ద్రోహి : సీఎం గెహ్లాట్



జైపూర్,నవంబరు 24: రాజస్థాన్‌లో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత పోరు ముదురుతోంది. కాంగ్రెస్ పార్టీలో వర్గాలు, వర్గాల మధ్య పోరు సహజం. సీఎం అశోక్ గెహ్లాట్‌కు, సచిన్ పైలట్‌కు మధ్య పచ్చగడ్డివేస్తే మండేవిధంగా తయారైంది. సచిన్ పైలట్ పేరెత్తితే అశోక్ గెహ్లాట్ మండిపడుతున్నారు. సచిన్ పైలట్ నమ్మక ద్రోహి అని గురువారం ఓ టీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో గెహ్లాట్ విమర్శించారు.

ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీ నుంచి సచిన్‌కు రూ.10 కోట్లు అందినట్లు ఆరోపించారు. కేంద్ర మం త్రులు అమిత్ షా, ధర్మేంద్ర ప్రధాన్‌ను ఆయన ఢిల్లీ లో కలిసినట్లు తెలిపారు. సచిన్‌పైలట్ వర్గం ఎమ్మెల్యే ల్లో కొందరికి రూ.5 కోట్లు, మరికొందరికి రూ.10 కోట్లు ముట్టాయని ఆరోపించారు.

ఢిల్లీలోని బీజేపీ కార్యాలయం నుంచి ఆడబ్బులు అందినట్లు, పైలట్ శిబి రాన్ని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సందర్శించి నట్లు వివరించారు. దీనికి సంబంధించి తన వద్ద ఆధారాలు ఉన్నట్లు తెలిపారు. సచిన్ పైలట్‌ను సీఎంగా చేస్తే రాజస్థాన్ ప్రజలు ఆమోదించరని చెప్పారు.

అలాంటి ద్రోహి ఎప్పటికీ ముఖ్యమంత్రి కాలేడని మండిపడ్డారు. పట్టుమని పది మంది ఎమ్మెల్యేల మద్దతు కూడా లేని వ్యక్తిపార్టీలో తిరుగుబాటుకు ప్రయత్నించాడని నిప్పులు చెరిగారు. అలాంటి వ్యక్తిని కాం గ్రెస్ అధిష్టానం సీఎంగా చేయబోదని చెప్పారు. ఆయనను సీఎంగా చేస్తున్నట్లు జరుగుతున్న ప్రచారం వల్లే తనవర్గం ఎమ్మెల్యేలు ఎదురుతిరిగినట్లు తెలిపారు.

## వివాదానికి దారితీసిన జమా మసీదులోకి మహిళల ప్రవేశంపై నిషేధం

### లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా జోక్యంతో నిషేధం ఎత్తివేత



న్యూఢిల్లీ, నవంబరు 24: ఢిల్లీలోని ప్రఖ్యాత జమా మసీదులోకి పురుషుడు తోడులేని ఒంటరి మహిళల ప్రవేశంపై మసీదు మేనేజ్‌మెంట్ కమి టీ నిషేధం విధించింది. ఒంటరి స్త్రీ అయినా లేదా మహిళల బృందమైనా మగవాళ్లు వెంట లేకుండా అనుమతించబోమని ప్రవేశ ద్వారాల వద్ద నోటీ సులు అంటించారు. మసీద్ ప్రాంగణంలోకి ప్రవేశిం చాలనుకునే మహిళలు వారి కుటుంబంలోని పురుష లను వెంటబెట్టుకుని రావాలని తెలిపింది. కొద్దిరోజుల క్రితం అంటించిన ఈ నోటీసుల విషయమై వివాదం తలెత్తింది. జమా మసీదు పాలనా యంత్రాంగానికి నోటీసు జారీ చేయనున్నట్లు ఢిల్లీ కమిషన్ ఫర్ ఉమెన్ చైర్‌పర్సన్ స్వాతి మలివాల్ తెలిపారు. ఈ తరహా నిషేధం విధించేందుకు ఎవరికీ హక్కులులేవని తప్పుబట్టా రు. కొన్ని మహిళా హక్కుల సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. మసీదు నిర్ణయం ఆమోదయోగ్యంగా లేదన్నాయి. ఇది రాజ్యాంగ విరుద్ధమని విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) పేర్కొంది. ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వీహెచ్‌పీ జాతీయ అధికార ప్రతినిధి వినోద్ బన్సాల్ డిమాండ్ చేశారు.

అయితే, జమా మసీద్ కమిటీ నిర్ణయాన్ని మసీదు పీఆర్‌వో సబివుల్లా ఖాన్ సమర్థించారు. ప్రార్థనల కోసం వచ్చినవారికి ఇబ్బందికలిగించేలా సోషల్ మీడియా కోసం మహిళలు వీడియోలు షూట్ చేస్తున్నారని, అందుకే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని చెప్పారు. కుటుంబాలు లేదా దంపతులపై ఎలాంటి నిషేధంలేదని స్పష్టం చేశారు. వివాదంపై జామా మసీదు షాహి ఇమామ్ స్పందిస్తూ.. ఆ నోటీసులు ప్రార్థనలు చేసే అమ్మాయిలకు వర్తించవని చెప్పారు.

మసీదు ఆవరణలో కొన్ని అభ్యంతరకర సంఘటనలు జరుగుతున్నాయన్నాయని షాహి ఇమాబ్ సయ్యిద్ అహ్మద్ బుకారి చెప్పారు. జామా మసీదు ఓ ప్రార్థనా స్థలమని, ప్రార్థనల కోసం వచ్చేవారిని స్వాగతిస్తామన్నారు. అయితే, డేటింగ్ కోసం ఒంటరిగా వచ్చే మహిళల్ని నిషేధిస్తున్నట్లు తెలిపారు.

**లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా జోక్యంతో నిషేధం ఎత్తివేత**

ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా జోక్యంతో జామా మసీదులో అమ్మాయిల ప్రవేశంపై విధించిన నిషేధాన్ని ఎత్తివేశారు.లెఫ్టినెంట్ మసీదు షాహీ ఇమామ్ బుఖారీతో మాట్లాడి ఆఉత్తర్వును ఉపసంహరించుకోవాలని కోరారు. ఆ ఆదేశాలను వెనక్కి తీసుకునేందుకు అంగీకరించినట్లు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి.






## పవర్ కట్, ట్రెంచ్ ఫుట్‌తో
# ఉక్రెన్ సైనికుల అష్టకష్టాలు

కీవ్: ఉక్రెయిన్ డాన్‌బాస్ ఫ్రంట్‌లో శీతాకాలపు మంచు ఆ ప్రాంతాన్ని ముంచేస్తోంది. దాదాపు ప్రతి రోజూ ఈ ప్రాంతంలో మంచుకారణంగా వచ్చే చల్లటి నీటితో తడిగా మారుతోంది. వర్షం, మంచు వెరసి రోడ్లను బురదగా మారుస్తుండటంతోపాటు సైనికులు ట్రెంచ్ ఫుట్ అనే అనారోగ్య సమస్యతో పోరాడుతున్నారు. తూర్పు ఉక్రెయిన్‌లోని ఫ్రంట్‌లైన్‌లలో విద్యుత్ కోతలు కొనసాగుతున్న నేపథ్యంలో శీతాకాలం ముంచుకొస్తున్నందున వారు రాబోయే చలిని ఎలా తట్టుకోగలరని పలువురు ఉక్రెయిన్ వాసులు ప్రశ్నించారు. తూర్పున ఉన్న డాన్‌బాస్‌లో చలితోపాటు దయనీయమైన పరిస్థితులు ఉన్నాయి. ఫ్రంట్‌లైన్‌లకు సమీపంలో ఉన్న ఉక్రేనియన్ దళాలపైకి రష్యన్ సేనలు తరచూ దాడులకు తెగబడుతూనే ఉన్నారు. వారు (రష్యన్ సేనలు) జాంబీస్‌లా ఉన్నారు. మీరు వారిని కాల్చివేయాలి... లేకపోతే మరింత మంది వస్తూనే ఉంటారని 30ఏళ్ల ఉక్రేనియన్ సైనికుడు కాల్ సైన్ కిట్ ఎఎఫ్‌పికి చెప్పారు. దాదాపు ప్రతిరోజూ ఈ ప్రాంతంలో గడ్డకట్టే మంచు షీట్‌లు అదనంగా కరిగిపోయినందున ముందు భాగం తడిగా మారిమరింత ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి.

నేను వర్షంతో బాధపడుతున్నాను. మేము అక్షరాలా చిత్తడి నేలలో నివసిస్తు న్నాము. నిన్న నేను ఆసుపత్రికి వెళ్లేసరికి పెద్ద మట్టి కుప్పలా కనిపించానని కిట్ తెలిపారు. అనేక మంది సైనికులు ట్రెంచ్ ఫుట్‌తో బాధపడుతున్నట్లు ఇతర సైనికులు చెప్పారు. ఇది మొదటి ప్రపంచ యుద్ధంలో పెద్ద సంఖ్యలో సైనికులను బాధపెట్టింది. ట్రెంచ్ ఫుట్ అంటే పాదాల వాపు, తిమ్మిరితో కూడిన ఓ అనారోగ్య సమస్య. పదాతిదళంలో అనేక మంది సైనికులు ఈ సమస్యతో బాధపడుతున్నారని డాన్ బాస్‌లోని ప్రత్యేక దళాల యూనిట్‌తో పోరాడుతున్న 24 ఏళ్ల యువకుడికు తెలిపారు. వారి బూట్లు ఎప్పుడూ తడిగా ఉంటాయి. వారు చాలా అప్పుడప్పుడు నిద్రపోతారు. కొన్నిసార్లు వారికి ఆహార సామాగ్రితో ఇబ్బంది పడతారని తెలిపారు.

# మలేషియా కొత్త ప్రధానిగా అన్వర్

## నెరవేరిన చిరకాల స్వప్నం



కౌలాలంపూర్: మలేషియా ప్రధానిగా అన్వర్ ఇబ్రహీం నియమితులయ్యారు. ఎన్నికల ఫలితాలు ఎటూ తేలక రాజకీయ ప్రతిష్టంభన ఏర్పడటంతో మలేషియా రాజు... ప్రధానిగా ఇబ్రహీంను నిర్ణయించారు. దీంతో ఇబ్రహీం సుదీర్ఘకల నెరవేరింది. తన రాజకీయ జీవితంలో అన్వర్ ఇబ్రహీం ఎన్నో ఒడిదుడుకులను చవిచూశారు. 75ఏళ్ల అన్వర్ రాజకీయంగా గెలుపోటములు చూశారు. దశాబ్దాలుగా ఆయన ప్రధాని కావాలనుకున్నారు.

అన్వర్ 1947లో జన్మించారు. ఆయన తండ్రి ఇబ్రాహీమ్ అబ్దుల్ రహ్మాన్ మాజీ పార్లమెంటు సభ్యుడు. ఆయన తల్లి చె యాన్ హైసైన్ ఉత్తరాది రాష్ట్రం పెనాంగ్‌లో రాజకీయ ఆర్గనైజర్‌గా ఉండేది. అప్పట్లో మలేషియా బ్రిటిష్ రాజ్యంలో ఓ భాగంగా ఉండేది. అన్వర్ 1982లో యునైటెడ్ మలైస్ నేషనల్ ఆర్గనైజేషన్(యుఎంఎన్‌ఓ)లో చేరారు. 1990 దశకంలో ఆయన ఆర్థిక మంత్రిగా, ఉప ప్రధానిగా ఎదిగారు. నాడు మహతీర్ మొహమ్మద్ మలేషియా ప్రధానిగా ఉండేవారు. 1997-98లో ఆసియా ఆర్థిక మాంద్యం ఏర్పడినప్పుడు వారి మధ్య అభిప్రాయ బేధాలొచ్చాయి. కొందరు రాజకీయ పరిశీలకులు అన్వర్ ప్రధాని కావాలనుకుంటున్నాడని పేర్కొన్నారు. దాంతో మహతీర్ అతడిని పదవి నుంచి తొలగించాడు. అంతేకాక అన్వర్ యుఎంఎన్‌ఓ నుంచి బహిష్కృతుడయ్యాడు. అతడిపై అవినీతి, అసభ్య మైథునం ఆరోపణలు కూడా వచ్చాయి. 1999లో అతడికి ఆరు సంవత్సరాల జైలు శిక్ష పడింది. ఆ తర్వాతి సంవత్సరం అతడికి మరో తొమ్మిదేళ్ల జైలు శిక్షను పొడగించారు. ఆ రెండు జైలు శిక్షలు కొనసాగాయి.

మలేషియా సుప్రీంకోర్టు 2004లో అన్వర్‌పై ఉన్న అసభ్య మైథునం ఆరోపణను కొట్టివేస్తూ అతడి స్వేచ్ఛకు ఉత్తరువులు జారీ చేసింది. ఆయన కొన్ని రోజుల పాటు రాజకీయాలకు దూరంగా ఉండి తర్వాత 2013లో రాజకీయాలలోకి వచ్చాడు. అతడి కూటమి 50.87 శాతం ఓట్లు గెలుచుకుంది. కానీ పార్లమెంటులో మెజారిటీ సాధించలేకపోయింది. ఆరుగురు పిల్లలకు తండ్రి అయిన ఆయనపై వివాదాలు కొనసాగాయి. మళ్లీ అతడిని 2015లో ఐదేళ్ల కోసం జైలులో పడేశారు. కాగా తాను నిరపరాధినని ఆయన మలేషియా రాజుకు మొరపెట్టుకున్నాడు. మలేషియా రాజు ఆయనకు క్షమాభిక్ష పెట్టాడు. దాంతో అతడు ఉప ఎన్నికలు జరిగిన కొన్ని నెలలకే పార్లమెంటులోకి ప్రవేశించాడు. కాగా అన్వర్ గురువారం ప్రధానిగా పదవీ ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన " మలేషియా ప్రజలు కొత్త దిశను కోరుకుంటున్నారు. మార్పును కోరుకుంటున్నారు" అన్నారు.

# ఏమాత్రం అవగాహన లేని జగన్ పాలనలో ఇదేం ఖర్మరా బాబు

## మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



పాడేరు, (చైతన్యరథం), నవంబర్ 24: ఏమాత్రం అవగాహన లేని జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో ఇదేం ఖర్మరా బాబు అని ప్రజలు అనుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం పాడేరు నియోజకవర్గం పాడేరు మండలం కుమ్మరిపుట్టువద్ద నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. విత్తనం నుండి విక్రయందాకా రైతులను దగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చేందుకు అడ్డగోలు హామీలను ఈ ముఖ్యమంత్రి కురిపించారని, వాటిపై ప్రశ్నిస్తే రైతులకు బేడీలు వేసి జైల్లో పట్టే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ టీ ఎస్ బృందం గడిసుల రంజిత్, నారాయణరావు, శ్రీరామకృష్ణ, టీ సత్తిబాబు, అరకు నియోజకవర్గ ఇం చార్జి కిడారి శ్రావణ్‌కుమార్, మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు సివేరి అబ్రహం పాడేరు నియోజకవర్గ అబ్జర్వర్ రాజమండ్రి నారాయణ రావు, అరకు పార్లమెంట్ అబ్జర్వర్ భాస్కరరావు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు పొలుపర్తి గోవిందరావు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమేలి, చిట్టిబాబు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకటసురేష్ కుమార్ ఐదు మండలాల అధ్యక్షులు క్లస్టర్ ఇన్చార్జిలు యూనిట్ ఇన్చార్జిలు బూత్ కన్వీనర్లు సేవా మిత్రులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వరికి మద్దతు ధర కల్పించాలి

**- గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జ్ మద్దిపాటి వెంకట రాజు**



గోపాలపురం(చైతన్యరథం), నవంబర్ 24: వరికి మద్దతు ధర కల్పించాలని కోరుతూ గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లిలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కల్లాలలో ధాన్యం,రైతుకళ్లల్లో దైన్యం, ధాన్యం డబ్బులు ఆపొద్దు రైతుల ఉసురు తీయొద్దు అంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. ధాన్యం దళారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కల్లాలలోకివెళ్లి వరిని పరిశీలించారు. రైతులకు న్యాయం జరిగేంతవరకు రైతుపోరు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల పురం నియోజకవర్గం ఇంచార్జ్ మద్దిపాటి వెంకట రాజుతో పాటు దేవరపల్లి మండలం టీడీపీ అధ్యక్షులు అంద్రు అనిల్,ద్వారకా తిరుమలమండలం టీడీపీ అధ్యక్షులు లంక సత్యనారాయణ గోపాలపురం నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గుంటూరులో బాదుడే బాదుడు



గుంటూరు (చైతన్యరథం), నవంబర్ 24: గుంటూరు తూర్పు నియోజకవర్గం 8వ డివిజన్ పాత గుంటూరు జెండా చెట్టు దగ్గర వద్ద ఇన్ చార్జి మహమ్మద్ నజీర్ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఇంటిఇంటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రజాసమస్యలను ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపారు. ఈ కార్యక్రమంలో 8వడివిజన్ ప్రెసిడెంట్, కార్యవర్గం టీడీపీ నాయకులు, కార్పొరేటర్లు, రాష్ట్ర, పార్లమెంటరీ, నగర పార్టీ నాయకులు , అనుబంధ విభాగం నాయకులు, గుంటూరు తూర్పు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ధరల స్థిరీకరణ నిధి ఏ కాకులు ఎత్తుకెళ్లాయి?



- ఆక్వా రైతాంగాన్ని ఆదుకోవాలి
- చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఉద్యమిస్తాం
- కోవూరు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జి పోలంరెడ్డి ధినేష్‌రెడ్డి

కోవూరు (చైతన్యరథం), నవంబర్ 24: ధరల స్థిరీకరణ నిధి ఏ కాకులు ఎత్తుకెళ్లాయని కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పోలంరెడ్డి ధినేష్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఆక్వారైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్ని కావని తెలిపారు. పెరిగిన కరెంటు చార్జీల మోతలు అధికమయ్యాయన్నారు. ధరలు విపరీతంగా పెరిగినప్పటికీ రొయ్యల దరలు తగ్గిపోవడం బాధాకరమన్నారు. 100 కౌంట్ 200 రూపాయలు కూడా లేకపోవడం వల్ల ఆక్వారైతాంగం మొత్తం కుదేలు అయిపోయిందన్నారు. ఈరంగం మీద ఆధారపడి జీవనం చేస్తున్న వారు అందరూ నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్వా రైతులు నష్టపోతుంటే ప్రభుత్వం వేసిన త్రిసభ్య కమిటీ ఎంచేస్తుందో అర్థం కావడం లేదన్నారు. అలానే ఎన్నికల ముందు జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు ఏమైపోయాయి? రాష్ట్రం ఎటుపోతోందో తెలియని పరిస్థితిఏర్పడింది. జే టాక్స్ వల్లే ధరలుతగ్గిపోయి రైతులు నష్టపోతున్నారని తెలిపారు. ఆక్వారైతాంగాన్ని ఆదుకోవడం కోసం తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాడుగారి ఆధ్వర్యంలో పోరాటం చేయడానికి సిద్ధం. త్వరలోనే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆక్వా రైతులు,తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు



# దళిత ద్రోహి జగన్

## రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజు

**తిరుపతి (చైతన్యరథం), నవంబర్ 24:** దళిత ద్రోహి జగన్ అని రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు తెలిపారు. గురువారం తిరుపతిలో దళితుల సమరభేరి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ దళితులపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయి. స్వాతంత్ర్య ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నడూ జరగనన్ని దాడులు జగన్ రెడ్డి మూడున్నరేళ్ల పాలనలో జరిగాయి. నిలదీస్తే నిర్బంధం, ప్రశ్నిస్తే బేడీలు, అడ్డుకుంటే అవమానా లు అనేలా రాష్ట్రంలోని దళితులపై జగన్‌రెడ్డి ప్రభు త్వం వ్యవహరిస్తోంది.

దళితులపై దాదాపు 2 వేల కు పైగా దాడులు చేశారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని తుంగలో తొక్కారు. రాజకీయ కక్ష సాధింపులకు ఆయుధంగా వాడుకుంటున్నారు. చట్టం అసలు లక్ష్యాన్ని దెబ్బతీస్తున్నారు. రూ.20 వేలు అప్పు చెల్లించలేదని వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడైన తన డ్రైవర్ సుబ్రమణ్యంను నిర్దాక్షిణ్యం గా కొట్టి చంపారు. మాస్కు అడిగినందుకు విశాఖ పట్నంలో డాక్టర్ సుధాకర్ వేధించి చంపేశారు. మద్యం ధరల్ని ప్రశ్నించినందుకు చిత్తూరు జిల్లాలో దళిత యువకుడు ఓం ప్రతాప్‌ను చంపారు. అక్రమ ఇసుక రవాణాను ప్రశ్నించినందుకు తూర్పు గోదావరిలో వర ప్రసాద్‌కు గుండు గీయించారు.

పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంఛార్జీ చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నేడు తిరుపతిలో జరిగిన దళిత సమర భేరి ర్యాలీ సద స్సు కార్యక్రమానికి దళిత సోదరులు మద్దతు తెలు పడం సంతోషదాయకమన్నారు. దళిత సోదరులం దరూ కలిసి దళితుల హక్కులను సాధించుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కార్య కర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ర్యాలీలో దారి పొడవునా కార్యక్రమంలో పాల్గొన్న చల్లా రామ చంద్రారెడ్డి, ఎంఎస్ రాజులకు తెలుగుదేశం పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు కేరింతల మధ్య జేజేలు పలుకుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# జగన్ సభకు వెళ్తే ఆడవాళ్ల చున్నీలు తొలగించడం అన్యాయం

## చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగు మహిళా నేతలు




నిరసన తెలియజేస్తున్న తెలుగు మహిళా నేతలు

**చిలకలూరిపేట (చైతన్యరథం), నవంబర్ 24 :** జగన్ సభకు వెళ్తే ఆడవాళ్ల చున్నీలు తొలగించడం అన్యాయమని చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగు మహిళా నేతలు పేర్కొన్నారు. చిలకలూరిపేట పట్టణం లోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసి న మీడియా సమావేశంలో, చిలకలూరిపేట నియోజ కవర్గ తెలుగు మహిళలు మాట్లాడుతూ, పశ్చిమ గోదా వరి జిల్లా, నరసాపురంలో ముఖ్యమంత్రి సభకు నల్ల దుస్తులు ధరించిన వారిని అనుమతించక పోవడం ఏమిటన్నారు? మహిళలు వేసుకున్న నల్ల చున్నీలను తీయించడం పోలీసులకు తగదు అన్నారు. నల్ల వస్త్రా లను నిషేధిస్తూ వైకాపా ప్రభుత్వం ఏమైనా చట్టం చేసిందా! అని ప్రశ్నించారు? మహిళల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా వ్యవహరించిన ముఖ్యమంత్రి జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అయ్యప్ప భక్తులు, ముస్లిం మహిళలు నల్ల దుస్తులు ధరిస్తారని వీటిని గౌరవించాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నా రు. అందుకు భిన్నంగా మహిళలను అవమానించేలా ముఖ్యమంత్రి, పోలీస్ అధికారులు వ్యవహరిస్తే మహి ళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ ఏం చేస్తున్నా రని ప్రశ్నించారు? ప్రజల్నిచూసి జగన్ భయపడిపోతు న్నారని, అందుకే ఎక్కడికి వెళ్ళినా 2000 మంది పోలీసులు కాపలా పెట్టుకుంటున్నారని విమర్శిం చారు. ఈ కార్యక్రమంలో జరీనా సుల్తానా, నజీరు న్నీసా బేగం, అమరా రమాదేవి, పోపూరి లక్ష్మి, షేక్ గౌస్య, చెన్నంశెట్టి పద్మ, మిద్దెల వనిత బాయ్, అద్దంకి అనిత, రాయి పద్మ, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు కన మర్లపూడి తిరుమల లక్ష్మి(21 వ వార్డు), కూనల ప్రమీల (22 వ వార్డు), రాయని హరిత (36 వ వార్డు), పావులూరి అరుణ, వీరకుమారి, షేక్ బషీరు న్, షేక్ రేష్మ, అన్నపురెడ్డి లక్ష్మి, సిద్ధాబత్తుని సుభాషిని తదితరులు పాల్గొనడం జరిగింది

# ధరలు చుస్తే ఆకాశం అభివృద్ధి మాత్రం శూన్యం

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్యామ్ చంద్ర శేషు




**జంగారెడ్డిగూడెం (చైతన్యరథం), నవంబర్ 24 :** ధరలు చుస్తే ఆకాశాన్ని అంటుతున్నాయని, రాష్ట్ర అభివృద్ధి చూస్తే శూన్యమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్యామ్ చంద్ర శేషు పేర్కొన్నా రు. జంగారెడ్డిగూడెం మండ లం తెలుగుదేశంపార్టీ ఆధ్వ ర్యంలో గురువారం గ్రామ పార్టీ అధ్యక్షుడు అధ్యక్షతన ఏ పోలవరంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్య క్రమంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు పాల్గొన్నారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ పంచాయితీలను నిర్వీర్యం చేసి పంచాయతీల్లో ఉన్న డబ్బులను సైతం కాజేసిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర అభివృద్ధి ఎక్కడ లేదు, ధరలు మాత్రం ప్రతి దాని మీద ఆకా శాన్ని తాకడంతో పాటు అధిక పన్నులు కూడా వసూ లు చేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా రు అని అన్నారు. ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని జోస్యం చెప్పారు. మండల ప్రధానకార్య దర్శి కుక్కల మాధవరావు మాట్లాడుతూ ఈరాష్ట్రంలో రౌడీ పాలన నడుస్తోంది అన్నారు. ఎక్కడ చూసినా కేసులు, దాడులు, అక్రమ అరెస్టులు తప్పితే అభివృద్ధి లేదని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి చిట్టబోయిన రామలింగేశ్వరరావు ఏ పోలవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు విస్సంపల్లి వెంకట స్వామి, మాజీ ఎంపిటిసి గన్నమని వెంకట శ్రీనివాస్, తిరుమలశెట్టి ధర్మరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గొల్లమండల శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షుడు భూస సత్యనారాయణ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు ఎల్మే వరప్రసాద్, తెలుగు యువత గోలి అనిల్, లాగు సురేష్, ఎస్సీ సెల్ మండల అధికార ప్రతినిధి తాళ్లూరు వెంకటేశ్వరరావు, బాగవల్లి రత్నాజీ రావు, రాగాని శ్రీనివాసరావు, కంచర్ల మధు, తసుమల సుబ్బారావు, నిజాపరపు సుధాకర్, పెట్టె సాహెబ్. తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీ లిక్కర్ స్కామ్ కదులుతున్న తాడేపల్లి కూసాలు

## శాసనసభ్యులు గద్దె రామమోహన్



విజయవాడ (చైతన్యరథం), నవంబర్ 24: ఢిల్లీ లిక్కర్ స్కామ్ నుంచి తప్పించుకోవడానికే విజయసాయిరెడ్డి క్రిమినల్ తెలివితేటలతో ఫోన్ పోయిందని నాటకాలు అడుతున్నాడని, ఢిల్లీ లిక్కర్‌స్కామ్‌తో తాడేపల్లి కూసాలు కదులుతున్నాయని శాసనసభ్యులు గద్దె రామమోహన్ పేర్కొన్నారు. గురువారం అశోక్‌నగర్‌లోని తూర్పు తెదేపా కార్యాలయంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా నిరుపేద రజకకుటుంబాలకు చెందిన ఏడుగురికి రూ.49 వేలు విలువ చేసే 7 ఇస్త్రీ పెట్టెలను శాసనసభ్యులు గద్దె రామమోహన్ సొంత నిధులతో ఉచితంగా అందజేశారు.

ఈసందర్భంగా శాసససభ్యులు గద్దె రామమోహన్ మాట్లాడుతూ వైకాపా వారి అబద్ధాలకు, అరాచకాలకు హద్దుపొద్దు లేదని దానిలో భాగంగానే విజయసాయిరెడ్డి తన ఫోన్ పోయిందంటూ నాటకాలు అడుతున్నారన్నారు. విజయసాయిరెడ్డి తన ఫోన్ పోయిందని చెప్పడం వెనుక ఆయన అల్లుడు శరచ్చంద్రారెడ్డి అరెస్టు అవ్వడమే ప్రధాన కారణమని, దొంగ ఇంట్లోనే దొంగ తనం జరిగిందంటే ఎవరూ నమ్మరని, విజయసాయిరెడ్డి ఫోన్ దొంగలించడం ఒక పెద్ద నాటకమన్నారు. దొంగే దొంగ అన్నట్లుగా ఏ2 విజయసాయిరెడ్డి వ్యవహరిస్తున్నారని, విజయసాయిరెడ్డి ఫోన్ నిజంగా పోయిందా? లేక జగన్‌రెడ్డిదాచేశారా?అనే అనుమానం ప్రజలలో కలుగుతోందన్నారు. విజయసాయి ఫోన్ చెక్‌చేస్తే శరత్చంద్రారెడ్డి,విజయసాయిరెడ్డి లావాదేవీలు, లిక్కర్ స్కామ్ వాటాల వ్యవహారం ఇతర అంశాలు కూడా బయటకు వస్తాయని ముందస్తు జాగ్రత్తతోనే విజయసాయిరెడ్డి ఆయన ఫోన్నుదాచి, పోయిందని డ్రామాలు అడుతున్నారన్నారు.నేరాలు చేసేవారు దొరకకుండా ముందుగానే ఎక్కడో హాస్ప టల్లో వైద్యం చేయించుకున్నట్లుగా దొంగసాక్ష్యాలు తయారుచేసుకోవడం సినిమాల్లో చూసామని, దాన్ని ఆంధ్రరాష్ట్రంలో వైకాపా నాయకులు నిజంచేస్తున్నారన్నారు. వివేకానందరెడ్డి అత్యంత దారుణంగా చంప బడ్డారని, గతంలో గొడ్డలిపోటు వేసి, గొడ్డలిని దాచి, నెత్తుటి మరకలను కడిగేసి గుండెపోటు అని అసత్యాలు చెప్పిన విజయసాయిరెడ్డికి ఫోన్ దాచి పోయిందని చెప్పటం అంత కష్టమైన పనికాదన్నారు.నిన్న గంజాయితో దొరికి ఒక విద్యార్థి అరెస్టు అయ్యారని, వారి తల్లిదండ్రులు రోదిస్తున్నారని,ఇంత పెద్దఎత్తున విజయవాడలో గంజాయి దొరకడానికికారణం జగన్ ప్రభుత్వం, వైకాపా నాయకులే కారకులన్నారు.జగన్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను రాష్ట్ర ప్రజలు గమనించి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని గద్దె రామమోహన్ కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, రజక సంఘం నాయకులు వల్లూరు మధు,శాయన సత్యానారాయణ, గొల్లపూడి నాగేశ్వరరావు,పఠాన్ హయాతాన్, బండి బాలయోగి, గద్దె రమేష్, ఈశ్వర్ పేరేపి, కె. రవికుమార్,మాదాల చిన్నతల్లి పాల్గొన్నారు.

# మైనార్టీ ప్రజలను మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం

## - టిడిపి ఇన్చార్జ్ వి.యస్.అమీర్ బాబు



కడప(చైతన్యరథం), నవంబర్ 24: కడప నగరంలోని జిల్లా టిడిపి కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ వి.యస్.అమీర్‌బాబు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతు మైనారిటీల సంక్షేమంపై ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం గడిచిన మూడున్నర సంవత్సరల్లో దాదాపు 20వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్టు ఉత్తుత్తి ప్రకటనలు చేసింది. ఈ ప్రకటనపట్ల మైనార్టీ వర్గాల ప్రజలునిజంగా ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టారా! అని ఆశ్చర్యపోయారు. తీరా చూస్తే ఇదంతా అబద్ధం. ఆంధ్ర రాష్ట్రమైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారిక వెబ్‌ను దర్శించి పరిశీలించగా ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుండి 31మే 2022 వరకు 3,577.07 కోట్లు నవరత్నాల పథకం ద్వారా మైనార్టీ వర్గాల లబ్ధిదారులకు అందించినట్లు ఉంది. 20వేల కోట్లలో ఖర్చు చేయగా మిగిలిన సొమ్ము దాదాపు రూ.16,423 కోట్లు కొరకు షేక్ మరియు ముస్లిం సంచార జాతులు మరియు ఇతర మైనారిటీ బిసి కార్పొరేషన్ల వెబ్ లో పరిశీలించుటకు ప్రయత్నించగా ఎటువంటి సమాచారం అందుబాటులో లేదు. 20వేలకోట్ల రూపాయలు నవరత్నాల పథకం అమలులో భాగంగా మైనార్టీలకు అందజేశారా! లేదా మైనారిటీలకు ప్రత్యేక పథకాల ద్వారా అమలు చేశారా!! అనే మీమాంసలో పడ్డారు. నవరత్నాలు పథకాలద్వారా లబ్ధిదారులుకు అందజేస్తే అది అన్ని వర్గాల ప్రజలకు అందజేస్తున్న పథకం కాబట్టి ప్రత్యేకంగా మైనార్టీ పథకంగా మైనార్టీల కోసమే ఖర్చుపెట్టినట్టుగా ప్రకటించుకోవడం సబబుకాదు. ఎంతవరకు సమంజసం?నవరత్నాల పథకం కొరకు లబ్ధిదారులకు విధించిన ఆంక్షలు మాదిరే ఇటీవల ప్రవేశపెట్టిన షాదీ తోఫా పథకానికి విద్య అర్హతను విధించి మైనార్టీ వర్గాల పిల్లలు విద్యావంతులు అవ్వాలని మంచి ఉద్దేశంతో ఈషరతు విధించినట్టు ప్రభుత్వాధినేత ప్రకటించడం సరికాదు. మైనార్టీ వర్గాలను విద్యావంతులు చేయాలనుకుంటే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 29మరియు 30లో తెలిపిన మైనారిటీ హక్కుల ప్రకారం మైనారిటీ విద్యాసంస్థలుకు నిధులివ్వాలి.ఎయిడ్‌అందించి విద్యాసంస్థలు ఏర్పరచి విద్యావంతులను చేయుటకు కృషిచేయాలి. వివాహానికి పథకం పొందాలంటే పదో తరగతి చదవడం తప్పనిసరి అనటం ఎంతమాత్రం సబబు కాదు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బిల్లునురూపొందించి అమలుకు చట్టంచేసిన చారిత్రాత్మకమైనారిటీ(సబ్‌ప్లాన్)"కాంపోనెంట్ యాక్ట్" పట్ల మైనార్టీలు స్పందించక పోవటానికి కారణం మైనారిటీ సబ్‌ప్లాన్‌కి ముందు రాష్ట్రంలో అమల్లో ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ(సబ్ ప్లాన్) కాంపోనెంట్ యాక్ట్ నిధులు ఇతర పథకాలకు మళ్లించారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నగర ప్రధానకార్యధర్శి జలతోటి జయకుమార్,రాష్ట్రమైనార్టీ ప్రధానకార్యదర్శి సి.యస్. నాసర్ అలీ,నగరమైనార్టీ సేల్ అధ్యక్షులు షేక్ ఇమ్రాన్, షేక్ చాంద్ భాష తదితరులు



# తాడిపత్రిలో నల్ల మాస్కులు ధరించి మౌనప్రదర్శన

తాడిపత్రి(చైతన్యరథం), నవంబర్ 24: తాడిపత్రి పట్టణంలో జెసి అనుచరులు, టీడీపీ అనుచరులపై వైసీపీ మూకల దాడికి నిరసనగా గురువారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. జెసి అష్మిత్‌రెడ్డి, జెసి ప్రభాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. స్థానికులు సీబీ రోడ్డు నందు నల్ల మాస్కులు ధరించి మౌన ప్రదర్శన నిర్వహించారు. తాడిపత్రిని ప్రశాంతంగా ఉండనివ్వండి, తాడిపత్రి అభివృద్ధికి పోటీపడండి అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అనుచరులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మత్స్యకారులు అమ్ముకునే చేపలు, రొయ్యల్లో కూడా కమీషనా? జగన్‌రెడ్డి

## దేవినేని ఉమామహేశ్వరావు



మైలవరం (చైతన్యరథం), నవంబర్ 24: మత్స్యకారులు అమ్ముకునే చేపలు, రొయ్యల్లో కూడా కమీషను కావాలా? జగన్‌రెడ్డి అని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జలవనరుల శాఖ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు ప్రశ్నించారు. గురువారం ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చదువుకునే పిల్లలకు మేనమామ అవుతాని.. కంసమామ అయ్యాడన్నారు. విద్యా విధానం మొత్తాన్ని భ్రష్టు పట్టించాడు. సాగునీటి ప్రాజెక్టులను పడుకోబెట్టాడు. నీరు చెట్టు బిల్లులు రానివ్వకుండా కోర్టుల చుట్టూ తిప్పుతున్నాడు. జగన్‌రెడ్డి కోర్టు ముందు చేతులు కట్టుకున్నానని డీజీపీ చీఫ్ సెక్రటరీలను కూడా కోర్టుమెట్లెక్కించి వ్యవస్థలన్నిటిని భ్రష్టు పట్టించాడు. అందరినీ కోర్టు బోనులో పెడుతున్నాడు. ధాన్యం డబ్బులకు ఇంతవరకు దిక్కుమక్కు లేదు. గోను సంచులు ఇవ్వలేదు. కనీసం కిరాయి డబ్బులు కూడా రాలేదు. తాత ముత్తాతలు ఇచ్చిన ఆస్తుల పట్టాలపై నీ బొమ్మలు ఏంటి జగన్‌రెడ్డి? ఎన్నికల ఫలితాలు వచ్చిన 24 గంటలు తిరగకుండా ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు పెడతాం. నేడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. మీ అయ్యా కొడుకులు గెలవడానికి ఆరోజు కడప రౌడీలు బాంబులు కావాలి ఈరోజేమో కులం కావాలా? అయ్యకు మైండ్ లేదు అంటారు కొడుకుకి ఉందా? మీ డ్రామాలు కట్టి పెట్టండి పరిపాలన చేతకాక కులాల మధ్య చిచ్చు పెడుతున్నాడు. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అని ప్రజలు బాధపడుతున్నారు. పార్టీ శ్రేణులు అందరూ కలిసి డిసెంబర్ ఫస్ట్ నుంచి ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం ద్వారా ప్రజల కష్టాలు, బాధలు తెలుసుకుందామని దేవినేని ఉమామహేశ్వరావు తెలిపారు.

---

### జగన్ నరసన్నపేటకు ప్రజాప్రతినిధిగా రాలేదు..

# ఉగ్రవాదిలా వచ్చారు

**మాజీ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి**



నరసన్నపేట (చైతన్యరథం), నవంబర్ 24: జగన్ నరసన్నపేటకు ప్రజాప్రతినిధిగా రాలేదని, ఒక ఉగ్రవాదిలా వచ్చారని మాజీ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి పేర్కొన్నారు. గురువారం పాత్రికేయులు, ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో పాల్గొని బగ్గు రమణమూర్తి ప్రసంగిస్తూ.. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బుధవారం నరసన్నపేట పర్యటనలో భాగంగా జగనన్న శాశ్వత భూ హక్కు- భూ రక్ష పత్రాల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి, మంత్రులు, స్థానిక శాసనసభ్యులు మాట్లాడిన మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని అన్నారు. నరసన్నపేటలో చూస్తే ఒక ఒక ప్రజా ప్రతినిధి వచ్చేటట్లు లేదని ఒక ఆర్థిక నేరగాడు ఉగ్రవాదులు వచ్చేటట్లు పట్టణంలో, పోలీసు పహార భారీకేడ్లు నిర్మించి, కనీసం ప్రజలకు ఆసుపత్రులకు, విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్దకు సకాలంలో వెళ్లేటట్లు లేకుండా ట్రాఫిక్ ఆంక్షలు ట్రాఫిక్ జామ్ చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలుగ చేశారని అన్నారు. ముందుగా ముఖ్యమంత్రి విచ్చేసిన సందర్భంగా పోలీసు విధులు నిర్వహించడానికి వచ్చి సభలో గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ మృతి పట్ల తమ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ తక్షణమే ప్రభుత్వం అన్ని విధాల కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ నితూలనాడుతూ మాట్లాడడం తగదన్నారు. తెలుగుదేశం పార్టీ పేదరికం లేని సమాజం నిర్మించాలని, ఈరాష్ట్ర ఆత్మ అభిమానం కాపాడాలనే ఉద్దేశంతో యుగపురుషుడు అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించారని, అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన పనిచేసి,నీతినియమాలతో కూడిన పార్టీ,ప్రపంచ దేశాల్లో తెలుగు వారి ఖ్యాతిని పెంచినది తెలుగుదేశం పార్టీ అని అన్నారు. రాష్ట్రము అభివృద్ధి లక్ష్యంగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారు అని.మీ వైఎస్ఆర్పిపి పార్టీ ఒక అవినీతి సామ్రాజ్యంతో కూడుకున్న పార్టీ అని ఆ పార్టీలో అందరూ దొంగలు, దోపిడీదారులు, మాఫియా గ్యాంగ్, భూబకాసురులు, కబ్జాదారులు సంఘ విద్రోహులు,సొంత కుటుంబ సభ్యులను చంపి రక్త చరిత్ర కలిగినటువంటి పార్టీ వైస్సార్సీపీ పార్టీ అన్నారు. మీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో అప్పులు దౌర్జన్యాలు దోపిడీలు అక్రమాలు విపరీతంగా జరిగాయన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని రానున్న రోజుల్లో మీకు ప్రజలు తగు బుద్ధి చెప్తారనిఅన్నారు.

---

### నలుపుకు భయపడి నల్ల చున్నీలను లాక్కొని

# సభకు తీసుకెళ్లడమేంటి?

**- పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మిడి సంధ్యారాణి**



సాలూరు(చైతన్యరథం), నవంబర్ 24: నలుపుకు భయపడి నల్ల చున్నీలను లాక్కొని జగన్ నిర్వహించే సభకు తీసుకెళ్లడమేంటని పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మిడి సంధ్యారాణి ప్రశ్నించారు. గురు వారం సాలూరులో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇటీవల శ్రీకాకు ళం జిల్లాలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడిన మాటలు చాలా హాస్యాస్పదంగా ఉన్నాయి. చవకబారు మాటలు మాట్లాడారు. తనకు తాను చాలా గొప్పగా, ఎంతో గొప్ప వ్యక్తినని గొప్పలు చెప్పుకున్నారు. తాటాకు చప్పుళ్ళు చేస్తున్న జగన్ సంగతి రాష్ట్రమంతా తెలుసు. తండ్రి ముఖ్యమంత్రి పీఠంపై ఉండగా ఆయన పదవిని అడ్డుపెట్టుకుని లక్ష కోట్లు మింగిన వ్యక్తి జగన్. 14 కేసుల్లో A1 ముద్దాయిగా ఉండి, 16 నెలలు జైల్లో చిప్పకూడు తిన్న వ్యక్తి జగన్. తండ్రికి రాజకీయ బిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన వ్యక్తి జగన్. బాబాయిని గొడ్డలి పోటుతో దాయాదులు చంపేస్తే గుండెపోటు అని నమ్మించాల నుకున్నారు. సొంత తల్లిని, చెల్లిని ఇంట్లోంచి గెంటేశాడు. తండ్రి మరణిస్తే పార్థివదేహాన్ని పక్కన పెట్టుకొని ముఖ్యమంత్రి పదవి కోసం, అత్యాశతో, నీచంగా ఆలోచించి శవం పక్కనే సంతకాలు చేయించిన వ్యక్తి జగన్ రాజ్యాంగాన్ని గౌరవించ కుండా, ప్రజల అభిమతాన్ని గ్రహించకుండా వ్యవహరిస్తున్న వ్యక్తి జగన్ కోడికత్తి డ్రామా ఆడి, మాట తప్పి మడమ తిప్పుతున్న వ్యక్తి జగన్ పాదయాత్రలో అడ్డదిడ్డమైన హామీలు ఇచ్చారు. ఈ వ్యక్తి ఎన్టీఆర్ రామారావు గురించి చంద్రబాబు గురించి మాట్లాడటం అంటే దెయ్యాలు వేదాలు వల్లించడమే మామకు వెన్నుపోటు అని అంటున్నారు. ఆరోజు చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని యావత్ ఆంధ్ర ప్రదేశ్ ఒప్పుకోబట్టే తరువాత వచ్చిన ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని మళ్లీ సీఎంగా అధికారం ఇచ్చి నటువంటి చరిత్ర ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఉంది. ఆ రోజు ఎన్టీ రామారావుని లక్ష్మీపార్వతి నుండి కాపాడడానికి, NTR సంతానం, తెలుగుదేశం పార్టీ కుటుంబం, రాష్ట్రంలో ప్రజలు అందరూ కలిసి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేయడానికి కారణం "ప్రజల బాగు కోసం, రాష్ట్ర క్షేమం కోసం" అంతేగాని తండ్రి శవాన్ని పక్కన పెట్టుకొని సంతకాలు సేకరించి ముఖ్యమంత్రి అయిపోవాలనుకోలేదు. జగన్‌రెడ్డి మాట్లాడుతున్న మాటలు పిల్లలు కూడా నమ్మలేక, నవ్వుకుంటున్నారు. ఆ ముఖ్యమంత్రి పీఠానికి విలువ,గౌరవం ఉంటుంది. చాలా ఉన్నతమైన స్థానం ఆ CM కుర్చీ పరువు తీసే స్తున్న జగన్‌కు మంచి బుద్ధి ప్రసాదించిన మని దేవుని కోరుతున్నానని పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.

# వైసీపీ నాయకుల డీజిల్ దందా - ప్రభుత్వానికి కోట్లలో గండి

## మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు



అనంతపురం(చైతన్యరథం), నవంబర్ 24 : వైసీపీ నాయకులు డీజిల్ సరఫరా పేరుతో సరికొత్త దందాకు తెరలేపారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. గురువారం అనంతపురం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాయలసీమలో సహజవనరులను యథేచ్ఛగా కొల్లగొట్టి, కోట్లాది రూపాయలు దోచుకుంటున్నారన్నారు. రాయలసీమలో దొరికే ఇసుక, మట్టిని అక్రమంగా కర్ణాటక రాష్ట్రానికి ఎగుమతిచేయడంలో ఆరితేరిన వైసీపీనాయకులు నేడు కర్ణాటక నుండి పెద్దఎత్తున డీజిల్‌ను అక్రమంగా తీసుకువచ్చి రాయలసీమలో విక్రయిస్తున్నారన్నారు. ప్రతినెలా లక్షల సొమ్మును కాజేస్తూ, పన్నుల రూపంలో ప్రభుత్వానికి రావాల్సిన రూ.కోట్ల ఆదాయానికి గండికొడుతున్నారన్నారు.ఒక లీటర్ డీజిల్ ఆంధ్రప్రదేశ్‌లో కన్నా కర్ణాటకలో దాదాపు రూ.10 తక్కువగా లభిస్తోందన్నారు. అనంతపురంలో లీటర్ డీజిల్ ధర రూ.99.42 ఉంటే బళ్లారిలో రూ.89.68 ధర ఉందన్నారు. ఒక్క లీటర్ డీజిల్‌పై రూ.9.74 ధర వ్యత్యాసం ఉందన్నారు. ఆర్టీసీతో వైసీపీ నాయకుల బినామిలు చేసుకొన్న డీజిల్ సరఫ రా ఒప్పందాలు చాలా విచిత్రంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. రిటైల్ డీజిల్ బంక్ యజమానులకు ఒక్క లీటరుపై రూ.2.15 కమీషన్ వస్తోందన్నారు. కానీ ఆర్టీసీకి ఒక్క లీటర్‌కు రూ.2.40నుండి 3.30దాకా ధరను తగ్గించి సరఫరా చేస్తున్నారన్నారు. రాయదుర్గం ఆర్టీసీడిపోకు రూ.97.43 రూపాయతో సరఫరా చేస్తున్నారన్నారు. ఆర్టీసీకి తమకొచ్చే కమిషన్ కన్నా తక్కువధరకు ఎలా సరఫరా చేస్తున్నారని కాలవ ప్రశ్నించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్టీసీ డిపోల్లో రోజుకు సుమారు లక్ష లీటర్లమేర డీజిల్‌వినియోగం ఉంటుందన్నారు. రాయలసీమ జిల్లాల్లో దాదాపు 5 లక్షలలీటర్ల దాకా డీజిల్ ఖర్చవుతోందన్నారు. ఈ నేపథ్యంలో 5లక్షల లీటర్లకుగాను ప్రభుత్వానికి వ్యాట్ లేదా లోకల్ సేల్స్ ట్యాక్స్ రూపంలో దాదాపు రూ.కోటి ఆదాయం రావాలన్నారు.ఒక్క లీటర్ డీజిల్ ధర పైన 22.25 శాతం లోకల్ ట్యాక్స్ ఉంటుందన్నారు. దీనికి అదనంగా రోడ్ సెస్, స్పెషల్ సేల్స్ ట్యాక్స్‌లను రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేస్తోందన్నారు. ప్రతి రూ.100 లోను నికరంగా రూ.పాతిక పైగా పన్ను రూపంలో ప్రభుత్వానికి రావాల్సి ఉందన్నారు. ఈలెక్కన రూ.5 కోట్లకు సుమారు కోటి రూపాయలకు పైగా ప్రభుత్వం ప్రతిరోజు నష్టపోతోందన్నారు. నెలకు నికరంగా ప్రభుత్వం రూ.30కోట్ల ఆదాయాన్ని కోల్పోతోందన్నారు. దొంగ లెక్కల్లో ఆరితేరిన రాయలసీమ వాసి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఈదందాపై ఎందుకు దృష్టి పెట్టడం లేదని కాలవ ప్రశ్నించారు. వైసీపీ నేతలే కర్ణాటక రాష్ట్రం నుండి పెద్ద ఎత్తున డీజిల్ దందా సాగిస్తున్నారని ఆరోపించారు. అక్కడినుండి తెచ్చిన డీజిల్‌ను ఆర్టీసీకి, డీజిల్ వినియోగం ఎక్కువ ఉన్న సంస్థలకు అక్రమంగా సరఫరా చేస్తున్నారన్నారు.

రాయదుర్గంలో గురువారం ఆర్టీసీడిపో దగ్గర కర్ణాటక నుండి వస్తున్న డీజిల్ ట్యాంకరును అధికారులు పట్టుకొంటె, ఆర్టీసీ డిపో మేనేజర్ నోరు మెదపపోవడం ఏంటని ప్రశ్నించారు. కొన్ని ఆర్టీసీ డిపోలకు ప్రభుత్వ విప్ రామచంద్రారెడ్డి సారథ్యంలోనే కర్ణాటక నుండి పెద్దఎత్తున డీజిల్ సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. అందువల్లే అధికారులు మౌనం వహిస్తున్నారన్నారు. ఇటీవల పెనుకొండలోని ఓ డీజిల్ బంక్‌లో అధికారులు తనిఖీ చేసి ఒక్కనెలలో దాదాపు రూ.22 కోట్ల లావాదేవీలు జరిగినట్లు గుర్తించారన్నారు. సదరుబంక్ నుండి పుట్టపర్తి, కదిరి,కళ్యాణ దుర్గానికి కూడా డీజిల్ సరఫరా అయినట్లు అధికారులు నిగ్గు తేల్చారన్నారు. ఇంత పెద్ద ఎత్తున డీజిల్ దందా జరుగుతున్నా ప్రభుత్వంలో ఉన్న పెద్దలు, ముఖ్యంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదని కాలవ నిలదీశారు. రాయసీమ వ్యాప్తంగా జరుగుతున్న డీజిల్ దందాలో ప్రభుత్వాదాయానికి గండి కొట్టి కోట్లాది రూపాయలు వైసిపి నాయకులు అక్రమార్జన చేస్తున్నారన్నారు. డీజిల్ దందాలో ఎవరెవరికి ఎంత వాటా ఉందో నిగ్గు తేల్చాల్చిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. ఇప్పటి కైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, డీజిల్ దందాను కొనసా గిస్తున్న వైసీపీ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవా లని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

# భూముల దోపిడీకే భూ హక్కు- భూ రక్షణ పథకం

## మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్



అనకాపల్లి, నవంబరు 24(చైతన్యరథం): జగన్‌రెడ్డికి పిచ్చి పరాకాష్టకు చేరిందని, ప్రజల భూమి హక్కు పుస్తకంపై తన ఫోటో వేసుకోవడం ఏమిటని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు ప్రశ్నించారు. పట్టాదారు పాస్ పుస్తకాలపై ప్రభుత్వ రాజముద్ర మాత్రమే ఉంటుందని, ఏ ముఖ్యమంత్రి తమ ఫోటో పెట్టుకోలేదన్నారు. గురువారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. ఇటువంటి చర్యలను తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పొలాల్లో హద్దులకోసం వేసే సర్వేరాళ్లు మీద కూడా జగన్మోహన్‌రెడ్డి ఫోటోలు వెయ్యడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ఈ వేషాలు చూసి రైతులు అందరూ ఆశ్చర్యపోతున్నారని చెప్పారు.భూదోపిడీని యథేచ్ఛగా కొనసాగించడానికే జగన్‌రెడ్డి శాశ్వత భూహక్కు-భూ రక్షణ పథకాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు. ప్రైవేటు వ్యక్తుల, ప్రశ్నించిన వారి భూములను నిషేధిత జాబితాలో(22ఏ) చేర్చి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వానికి చెందాల్సిన భూములను 22-ఏ జాబితా నుంచి తొలగిస్తూ వేలాది కోట్ల లూటీకి జగన్‌రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. విశాఖలో 42నెలల్లో సుమారు రూ.40 వేల కోట్ల విలువైన భూములను జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, వైసీపీ నేతలు కాజేశారని చెప్పారు. ఇప్పటికే రైతన్నల పట్టాదార్ పాస్‌పుస్తకాల రంగులుమార్చి జగన్‌రెడ్డిబొమ్మ ముద్రించుకున్నారని, ప్రజల ఆస్తులకు సంబంధించినవాటిపై తన బొమ్మ ముద్రించుకోవడానికి జగన్‌రెడ్డికి ఉన్న అధికారమేమిటిని ప్రశ్నించారు.ఈ పథకం కింద భూరికార్డులు ఇష్టం వచ్చినట్లు మార్చడంతో పాటు ఎవరు భూములు ఎవరు ఖాతాలోకి వెళ్తాయో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తంచేశారు. రైతుల అయోమయంలో ఉన్నారన్నారు. రైతులకు అప్పీల్‌కి వెళ్ళే అవకాశం ఉంటుందని చెబుతున్నప్పటికీ రిసర్వే సమయంలో వచ్చిన 19వేల ఫిర్యాదులు ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయని తెలిపారు. పైగా రైతులకు సమాచారం ఇవ్వకుండా, వారి అంగీకారం లేకుండానే హడావిడి తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఏ ఒక్క పథకం కూడా ప్రజామోదం పొందలేదన్నారు. పథకం ప్రకటించడం, మధ్యలో వదిలేయడమే జరుగుతుందని చెప్పారు. ఆపీళ్ల పరిష్కారం కాకుండా,భూ హక్కు పత్రాలు పంపిణీ చేసేందుకు జగన్‌రెడ్డి ఎందుకుఇంత తాపత్రయ పడుతున్నారో అర్థంకావడంలేదన్నారు. భూములు సర్వే అనంతరం చివరి నిమిషంలో కూడా భూములు రికార్డులను మార్చుకునేలా ఆంధ్రప్రదేశ్ భూహక్కుల చట్టం 1971 నిబంధనలు మార్పు చేశారని నాగ జగదీశ్వరరావు చెప్పారు.

### రెవెన్యూ యంత్రాంగానికి రికార్డులు మార్చే అధికారం అన్యాయం

ఇప్పుడు ఆర్వోఆర్ రూల్స్ మార్చడంవల్ల భూరికార్డులు సవరించడానికి రెవెన్యూవారికి విశిష్ట అధికారాలు కల్పించడం అన్యాయంఅని తెలుగురైతు ప్రధానకార్యదర్శి ఉగ్గిని రమణమూర్తి అన్నారు. చివరి నిమిషంలో కూడా భూమిరికార్డును ఖరారుచేసే వెసులుబాటును రెవెన్యూ శాఖకు కట్టబెడుతూ జీవో 573జారీ చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. జగన్‌రెడ్డి చేస్తున్న మార్పులు వైసీపీ భూకబ్జారులకు వరంగా మారుతుందని, సర్వే సమయంలో సంబంధిత వ్యక్తులు లేకపోతే ఆఆస్తి అన్యాకాంతమైనట్లేనని చెప్పారు.విదేశాల్లో ఉన్నవారు, వలస వెళ్లిన వారికి నోటీసులు ఎలాఇస్తారో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. మారిన నిబంధనలతో ఆభూములను వైసీపీ నేతలు కాజేసేందుకు జగన్‌రెడ్డి మాయలు చేస్తున్నారని రమ ఓణమూర్తి మండిపడ్డారు. విలేకరుల సమావేశంలో పార్టీ పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్ పాల్గొన్నారు.


ఆక్వా రైతులకు
ఇదే మా మ్యానిఫెస్టో.
• ఆక్వాజోన్, నాన్ ఆక్వాజోన్ అనే తేడా లేకుండా
యూనిట్ విద్యుత్ రూ.1.50కే ఇస్తాం
• నాణ్యమైన సీడ్, ఫీడ్ ఇచ్చే ఏర్పాటు చేస్తాం
• అధికారంలోకి రాగానే నీటిపన్ను, ఎఎంసి సెస్,
ట్రాన్స్‌ఫార్మర్ల ధరను పాత రేట్లకే అందేలా చేస్తాం.
• జనరేటర్లు, డీజిల్ అవసరం లేని విధంగా
24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తాం
• ఏరియేటర్లు, బోర్లు, మోటార్లు 50% సబ్సిడీపై ఇస్తాం.
• కోల్డ్ స్టోరేజ్ లు అవసరాన్ని బట్టి తీసుకువస్తాం.
• విజిలెన్స్, స్టేట్ జిఎస్టి, టాస్క్ ఫోర్స్, పొల్యూషన్
తనిఖీలు వంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం